RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM  KARIMNAGAR  VOLUME:18  ISSUE:78  FRIDAY ,AUGUST 28,2026  PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం  కరీంనగర్  సంపుటి :18  సంచిక :78  శుక్రవారం, ఆగస్టు 28, 2026,  పేజీలు -12  వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



# మీరాలం చెరువు అభివృద్ధి పనులను

# ఆకస్మికంగా పరిశీలించిన సీఎం రేవంత్

క్రేన్‌పైకి ఎక్కి పనులను చూసిన సీఎం రేవంత్ రెడ్డి
సస్పెన్షన్ బ్రిడ్జి పనులను క్రేన్‌పై నుంచి పర్యవేక్షించిన ముఖ్యమంత్రి
గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు
వాటర్ స్పోర్ట్స్, ఐల్యాండ్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సూచన



## ఆటో డ్రైవర్లకు గుడ్‌న్యూస్ చెప్పిన తెలంగాణ సర్కార్ 2



# మరోసారి విదేశీ పర్యటనకు సిద్ధమైన ప్రధాని మోదీ

ఇదిగో పూర్తి షెడ్యూల్ ఇదే.!

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. ఈ పర్యటనలో భాగంగా ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 1 వరకు నాలుగు రోజుల పాటు ఉజ్బెకిస్తాన్, కిర్గిజ్ రిపబ్లిక్‌లలో ఆయన పర్యటిస్తారు. మధ్య ఆసియా దేశాలతో భారత్ వ్యూహాత్మక సంబంధాలను బలోపేతమే లక్ష్యంగా ప్రధాని ఈ పర్యటనకు వెళ్లనున్నారుప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 1 వరకు నాలుగు రోజుల పాటు ఉజ్బెకిస్తాన్, కిర్గిజ్ రిపబ్లిక్‌లలో పర్యటించనున్నారు. మధ్య ఆసియా దేశాలతో భారత్ వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేసే దిశగా ఈ పర్యటన సాగనుంది. ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయేవ్ ఆహ్వానం మేరకు **మిగతా2లో**

## తెలంగాణ వాసుల కోసం ఢిల్లీలో హెల్ప్‌లైన్

- నేపాల్ వరదల్లో చిక్కుకున్న తెలంగాణ వాసులకు అండ
- విదేశాంగ శాఖ, భారత రాయబార కార్యాలయంతో సమన్వయం 2





## ఉత్తమ అధికారి ఇంట్లో ఏసీబీ సోదాలు సుమారు 100 కోట్ల అక్రమాస్తులు గుర్తింపు..!

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** భూపాలపల్లి జిల్లా భూగర్భ గనుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ) జయరాజు నివాసాలు, కార్యాలయాలపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు గురువారం మెరుపు దాడులు నిర్వహించి ఆయనను అరెస్టు చేశారు. ఈ తనిఖీల్లో సుమారు రూ.100 కోట్ల విలువైన అక్రమాస్తులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. **2లో**

# అల్ప పీడనం ఎఫెక్ట్




## రానున్న 24 గంటల పాటు ఈ జిల్లాల్లో భారీ వర్షాలు.!

2 వర్షాల కోసం ఎదురుచూస్తున్న తెలంగాణ వాసులకు హైదారబాద్ భారత వాతావరణ కేంద్ర అదిరిపోయే శుభవార్త చెప్పింది.




## టెన్త్ పాసైన వారికి పండగే

## నేరుగా పదో తరగతి మార్కులతో 25 వేల తపాలా ఉద్యోగాలు..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఇండియా పోస్ట్ నుంచి పదో తరగతి అర్హతతో భారీ ఉద్యోగ నోటిఫికేషన్ విడుదలైంది. GDS, BPM, ABPM, డాక్ సేవక్ పోస్టుల్లో 25 వేలకు పైగా ఖాళీలను భర్తీ చేయను న్నారు. రాత పరీక్ష లేకుండా పదో తరగతి మార్కుల మెరిట్ ఆధారంగా ఎంపిక చేస్తారు. అర్హత ఉన్న అభ్యర్థులు సెప్టెంబర్ 24 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.పదో తరగతి అర్హతతో ప్రభుత్వ ఉద్యోగం **మిగతా2లో**



## నేపాల్‌కు చైనా వార్నింగ్

**తెలంగాణ పత్రిక:** నేపాల్‌కు ఎగువన మరో ముప్పు రూపుదిద్దుకుం టోందని చైనా తాజాగా హెచ్చరిం చింది. మరో మూడు రోజుల్లో నేపా ల్‌లో మరో జలప్రళయం సంభవిం చే అవకాశం ఉందని పేర్కొంది. చైనా నీటి వనరుల శాఖ **మిగతా2లో**

# సోదరుడు కేటీఆర్‌పై కవిత తీవ్ర అసంతృప్తి



- రాఖీ పండుగకు కూడా అందుబాటులో ఉండకపోవడంపై ఆవేదన
- ఆడబిడ్డగా తన ఆత్మగౌరవం దెబ్బతిన్నదని భావోద్వేగ వ్యాఖ్య
- బీఆర్ఎస్‌లో అంతర్గత సంక్షోభం వల్లే ప్రజా సమస్యలపై దృష్టి పెట్టడం లేదని విమర్శ

**తెలంగాణ పత్రిక:** రాఖీ పండుగ నేపథ్యంలో తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాప కురాలు కల్వకుంట్ల కవిత తన సోదరుడు, బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఆసక్తి కర వ్యాఖ్యలు చేశారు. తన సోదరుడికి రాఖీ కట్టే అవకాశం మరో సారి దక్కకపోవడంపై **మిగతా2లో**



# పాడి కౌశిక్ రెడ్డికి ఎథిక్స్ కమిటీ నోటీసులు

- కడియం శ్రీహరిపై వ్యాఖ్యల నేపథ్యంలో కౌశిక్ రెడ్డికి నోటీసులు
- కౌశిక్ రెడ్డిని రాజకీయంగా బలి చేసేందుకు కుట్ర జరుగుతోందన్న వేముల ప్రశాంత్ రెడ్డి

**తెలంగాణ పత్రిక:** బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి తెలంగాణ శాసనసభ ఎథిక్స్ కమిటీ నోటీసులు జారీ చేయ డం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. కాంగ్రెస్ ఎమ్మెల్యే కడియ ం శ్రీహరిపై కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్య లపై వచ్చిన **మిగతా2లో**

ఏఐసీసీ పరిధిలో కొండా సురేఖ ఎపిసోడ్

# ఏ నిర్ణయమైనా స్వాగతిస్తాం



**తెలంగాణ పత్రిక:** మంత్రి కొండా సురేఖ అంశం కాంగ్రెస్ పార్టీ లో తీవ్ర దుమారాన్ని రేపుతున్న విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కొండా సురేఖ కూతురు సుస్మిత తీవ్ర వ్యాఖ్యలు చేయడం.. దీనిపై సురేఖకు క్రమ శిక్షణ కమిటీ నోటీసులు ఇవ్వగా.. కుమార్తె కామెం ట్స్‌కు తనను బాధ్యురాలిని చేయొద్దంటూ మంత్రి వివరణ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. తాజాగా, ఈ వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ **మిగతా2లో**



## మీరాలం చెరువు అభివృద్ధి పనులను ఆకస్మికంగా పరిశీలించిన సీఎం రేవంత్

మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న సస్పెన్షన్ బ్రిడ్జి పనుల పురోగతిని ఆయన సమీక్షించారు. పనుల తీరును పరిశీలించేందుకు భారీ క్రేన్‌పైకి ఎక్కి మరీ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడం గమనార్హం. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడిన ముఖ్యమంత్రి, పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. చెరువులోకి ఎలాంటి పరిస్థితుల్లోనూ మురుగునీరు వచ్చి చేరకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మీరాలం నుంచి మూసీలోకి వరద నీరు సులభంగా వెళ్లేలా నాలాను విస్తరించాలని కూడా సూచించారు. చెరువులో ఉన్న ఐల్యాండ్‌ను అభివృద్ధి చేయాలని, వాటర్ స్పోర్ట్స్ నిర్వహించేందుకు వీలుగా డిజైన్ రూపొందించాలని తెలిపారు. మొత్తంమీద మీరాలం చెరువును ఒక ప్రధాన పర్యాటక ఆకర్షణ కేంద్రంగా తీర్చిదిద్దాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## మరోసారి విదేశీ పర్యటనకు సిద్ధమైన ప్రధాని మోదీ

నరేంద్ర మోదీ ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 1 వరకు నాలుగు రోజుల పాటు ఉజ్బెకిస్తాన్, కిర్గిజ్ రిపబ్లిక్‌లలో పర్యటించనున్నారు. మధ్య ఆసియా దేశాలతో భారత్ వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేసే దిశగా ఈ పర్యటన సాగనుంది. ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయేవ్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ ఆగస్టు 29, 30 తేదీల్లో తాష్కెంట్‌లో పర్యటించనున్నారు.. ఉజ్బెకిస్తాన్ లో ప్రధాని మోదీకి ఇది నాలుగోసారి పర్యటన. గతంలో 2015, 2016, 2022లో కూడా మోదీ ఉజ్బెకిస్తాన్ లో పర్యటించారు. ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడితో చర్చలు ప్రధాని మోదీ తాష్కెంట్‌లో అధ్యక్షుడు మిర్జియోయేవ్‌తో ప్రతినిధి బృంద స్థాయి చర్చలు జరపనున్నారు. భారత్–ఉజ్బెకిస్తాన్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, డిజిటల్ అనుసంధానత, ఇంధనం, విద్య, ప్రజల మధ్య సంబంధాలు వంటి రంగాల్లో సహకారాన్ని సమీక్షించనున్నారు. వికసిత భారత్ 2047, ఉజ్బెకిస్తాన్–2030 అనే ఉమ్మడి అభివృద్ధి లక్ష్యాలపై కూడా ఇద్దరు నేతలు తమ ఆలోచనలు పంచుకోనున్నారు. ఈ పర్యటనలో తాష్కెంట్ లోని శాస్త్రి స్మారక చిహ్నాన్ని, తాష్కెంట్ స్టేట్ యూనివర్సిటీ ఆఫ్ ఓరియంటల్ స్టడీస్‌లోని మహాత్మా గాంధీ కేంద్రాన్ని కూడా ప్రధాని మోదీ సందర్శించే అవకాశం ఉందికిర్గిజ్ రిపబ్లిక్ లో ప్రధాని మోదీ పర్యటన ఇక ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు రెండు రోజులపాటు ప్రధాని కిర్గిజ్ రిపబ్లిక్ లో బిష్కెక్‌లో పర్యటించనున్నారు. కిర్గిజ్ రిపబ్లిక్ అధ్యక్షుడు సదిర్ జపరోవ్ ఆహ్వానం మేరకు 26వ షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో మోదీ పాల్గొంటారు. ఈ సమావేశం ఎస్‌సీఓ 25వ వార్షికోత్సవం సందర్భంగా జరుగుతోంది. 2017 నుంచి ఎస్‌సీఓ లో పూర్తి స్థాయి సభ్యదేశంగా ఉంది. భద్రత, అనుసంధానత, అవకాశాలు అనే భారత ప్రాధాన్యతలను మోదీ ఎస్‌సీఓ సమావేశంలో ప్రస్తావించనున్నారు. అనంతరం ఎస్‌సీఓ సభ్యదేశాల నాయకులతో ద్వైపాక్షిక సమావేశాలు కూడా నిర్వహించనున్నారు. అలాగే రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో కూడా ప్రధాని మోదీ భేటీ కానున్నారు. కీలక సమావేశాలు, ద్వైపాక్షిక చర్చలతో అనంతరం మధ్య ఆసియా గొప్ప సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలిచే 6వ వరల్డ్ నోమాడ్ గేమ్స్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొననున్నారు.

## నేరుగా పదో తరగతి మార్కులతో 25 వేల తపాలా ఉద్యోగాలు..

GDS, BPM, ABPM, డాక్ సేవక్ పోస్టుల్లో 25 వేలకు పైగా ఖాళీలను భర్తీ చేయనున్నారు. రాత పరీక్ష లేకుండా పదో తరగతి మార్కుల మెరిట్ ఆధారంగా ఎంపిక చేస్తారు. అర్హత ఉన్న అభ్యర్థులు సెప్టెంబర్ 24 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.పదో తరగతి అర్హతతో ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు ఇండియా పోస్ట్ భారీ నోటిఫికేషన్ జారీ చేసింది. దేశవ్యాప్తంగా వివిధ పోస్టల్ సర్కిళ్లలో గ్రామీణ డాక్ సేవక్ ఖాళీల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ ప్రకటన జారీ చేసింది. ఈ నియామకాల్లో అభ్యర్థులను పదో తరగతిలో సాధించిన మార్కుల మెరిట్ ఆధారంగా ఎంపిక చేయనున్నారు. ఈ రిక్రూట్‌మెంట్‌లో ఎంపికైన అభ్యర్థులు బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ , అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ , డాక్ సేవక్ వంటి హోదాల్లో విధులు నిర్వహించాల్సి ఉంటుంది. జులై 2026 సెషన్‌లో 25 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్ విధానంలో సెప్టెంబర్ 2, 2026వ తేదీ నుంచి దరఖాస్తు చేసుకోవచ్చు. ఇదే ఏడాది జనవరి సెషన్‌కు సంబంధించి ఇండియా పోస్ట్ 28,740 +కు ఖాళీలను భర్తీ చేసిన విషయం తెలిసిందే. ఈ నియామకాల్లో ప్రధానంగా కింది పోస్టులను భర్తీ చేయనున్నారు.గ్రామీణ డాక్ సేవక్ బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ డాక్ సేవక్ పోస్టులకు ప్రత్యేకంగా రాత పరీక్ష నిర్వహించకుండా పదో తరగతిలో అభ్యర్థులు సాధించిన మార్కుల ఆధారంగా మెరిట్ జాబితాను రూపొందించి ఎంపిక చేస్తారు. దీంతో పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన అభ్యర్థులకు ఈ ఉద్యోగాల్లో అవకాశాలు మెరుగ్గా ఉంటాయి. పదో తరగతిలో మ్యాథమెటిక్స్, ఇంగ్లిష్‌తో పాటు సంబంధిత పోస్టల్ సర్కిల్‌కు చెందిన స్థానిక భాష చదివి ఉండాలి. ఏపీ, తెలంగాణ పోస్టల్ సర్కిళ్లకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పదో తరగతి వరకు తెలుగు భాషను చదివి ఉండటం తప్పనిసరి. అదనంగా అభ్యర్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి. అలాగే సైకిల్ తొక్కడం వచ్చి ఉండటం కూడా అవసరం. అభ్యర్థుల వయోపరిమితి 18 నుంచి 40 సంవత్సరాల మధ్య ఉండాలి. రిజర్వేషన్ వర్గాలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం గరిష్ఠ వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 5 సంవత్సరాలు, ఓబీసీ అభ్యర్థులకు 3 సంవత్సరాలు, దివ్యాంగులకు 10 సంవత్సరాలు చొప్పున వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.ఈ అర్హతలు కలిగిన వారు ఆన్‌ఐలన్ విధానంలో సెప్టెంబర్ 21, 2026వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపికైన అభ్యర్థులకు పోస్టును బట్టి నెలవారీ టీఆర్‌సీఏ పోస్టులకు రూ. 12,000 నుంచి రూ. 29,380 వరకు, ఏబీపీఎం/డాక్ సేవక్ పోస్టులకు రూ. 10,000 నుంచి రూ. 24,470 వరకు జీతంగా చెల్లిస్తారు. ఈ నియామకాల్లో అభ్యర్థులకు సాధారణంగా రాత పరీక్ష నిర్వహించకుండా పదో తరగతిలో సాధించిన మార్కుల మెరిట్ ఆధారంగా ఎంపిక ప్రక్రియ చేపడతారు. మెరిట్ జాబితాలో ఎంపికైన అభ్యర్థులకు తదుపరి ప్రక్రియకు సంబంధించిన సమాచారాన్ని ఎస్ఎంఎస్, ఈమెయిల్ లేదా పోస్టు ద్వారా తెలియజేస్తారు. దరఖాస్తు ఫీజు కింద ఓసీ, బీసీ అభ్యర్థులు రూ. 100 దరఖాస్తు ఫీజు చెల్లించాలి. అయితే ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, ట్రాన్స్‌ఉమెన్ అభ్యర్థులకు ఫీజు నుంచి మినహాయింపు ఉంటుంది. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ఏదైనా ఒక పోస్టల్ సర్కిల్‌కు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. ఒకే అభ్యర్థి ఒకటి కంటే ఎక్కువ వేర్వేరు పోస్టల్ సర్కిళ్లకు దరఖాస్తులు సమర్పిస్తే అన్ని దరఖాస్తులు రద్దయ్యే అవకాశం ఉంటుంది. కాబట్టి దరఖాస్తు చేసే ముందు పోస్టల్ సర్కిల్‌ను జాగ్రత్తగా ఎంపిక చేసుకోవాలి.

## ఏఐసీసీ పరిధిలో కొండా సురేఖ ఎపిసోడ్... ఏ నిర్ణయమైనా స్వాగతిస్తాం

కుమార్తె కామెంట్స్‌కు తనను బాధ్యురాలిని చేయొద్దంటూ మంత్రి వివరణ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. తాజాగా, ఈ వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. కొండా సురేఖ ఎపిసోడ్ ఏఐసీసీ పరిధిలో ఉందన్నారు. క్రమశిక్షణ కమిటీ నివేదికను ఏఐసీసీకి పంపించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరిపైనా కోపాలు, కక్షలు ఉండవని.. కొండా మురళి తనతో ఎలాంటి సంప్రదింపులు జరుపలేదని మహేశ్ స్పష్టం చేశారు. అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా.. స్వాగతిస్తామని చెప్పారు. బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చినంత ప్రాధాన్యం ఏ పార్టీ ఇవ్వలేదన్నారు. తెలంగాణకు రావాల్సిన నీటి వాటాలో రాజీ ఉండదని తేల్చిచెప్పారు. తెలంగాణకు ఏ రకంగానూ అన్యాయం జరగకుండా చూసే బాధ్యత ప్రభుత్వానిదని అన్నారు. తనకు SIR నోటీసు అందిందని.. వివరాలు సమర్పిస్తానని ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## సోదరుడు కేటీఆర్‌పై కవిత తీవ్ర అసంతృప్తి

రేపు రాఖీ పండుగ నేపథ్యంలో తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత తన సోదరుడు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన సోదరుడికి రాఖీ కట్టే అవకాశం మరోసారి దక్కకపోవడంపై ఆమె తీవ్ర ఆవేదన, అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆడబిడ్డగా తన ఆత్మగౌరవం దెబ్బతిన్నదని వ్యాఖ్యానించడం చర్చనీయాంశంగా మారింది. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, రాఖీ పండుగ ప్రస్తావన రాగా కవిత భావోద్వేగానికి గురయ్యారు. "ఈసారి కేటీఆర్‌కు రాఖీ కడతారా?" అని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ఆమె స్పందిస్తూ, "పోయినసారి అడిగితే ఆయన ఊర్లో లేకుండా పారిపోయారు. ఈసారి అడగకుండానే ఏకంగా విదేశాలకు వెళ్లిపోయారు. ఆడబిడ్డలమైన మాకు కూడా ఆత్మగౌరవం ఉంటుంది కదా? మా ఆత్మగౌరవం చాలా తీవ్రంగా దెబ్బతింది" అని ఆవేదనతో అన్నారు. రాఖీ అంటే రక్త సంబంధమని, దాన్ని రాజకీయాలతో ముడిపెట్టకూడదని ఆమె హితవు పలికారు. రాఖీ విషయంలో తన అసంతృప్తిని వెళ్లగక్కడంతోనే కవిత ఆగలేదు. బీఆర్ఎస్ కీలక నేత హరీశ్ రావుపై సంచలన ఆరోపణలు చేశారు. హరీశ్ రావు, బీజేపీ–ఆర్ఎస్ఎస్ మద్దతుతో బీఆర్ఎస్ పార్టీని హస్తగతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇందుకోసం మెదక్‌లో రహస్య సమావేశాలు కూడా నిర్వహించారని అన్నారు. "నా సోదరుడు కేటీఆర్ చాలా అమాయకుడు, అందుకే నన్ను ఒక పథకం ప్రకారం పార్టీ నుంచి బయటకు పంపించారు" అని కవిత ఆరోపించారు. బీఆర్ఎస్‌లో ప్రస్తుతం తీవ్ర అంతర్గత సంక్షోభం నడుస్తోందని, అందుకే ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని ఆమె విమర్శించారు. పార్టీలో నెలకొన్న ఈ సంక్షోభం కారణంగానే ప్రజల పక్షాన నిలబడటంలో విఫలమవుతున్నారని అన్నారు. ప్రజలు ఈ విషయాలను గమనించి, తమలాంటి వారిని ఆశీర్వదించాలని కోరారు.

## పాడి కౌశిక్ రెడ్డికి ఎథిక్స్ కమిటీ నోటీసులు

ఈ నోటీసులపై బీఆర్ఎస్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. ఎథిక్స్ కమిటీ పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని... కౌశిక్ రెడ్డిని రాజకీయంగా బలిచేసేందుకే ఈ కుట్రలు పన్నుతోందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఘాటుగా విమర్శించారు. శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు దానం నాగేందర్, మందుల సామేల్, వీర్లపల్లి శంకర్, మంత్రి పొన్నం ప్రభాకర్ గతంలో మాట్లాడిన తీవ్రమైన పదజాలం, అసభ్య సైగల వీడియోలను ఈ సందర్భంగా వేముల ప్రదర్శించారు. సభలో సీఎం, అధికార పక్ష నాయకులు చేసిన బెదిరింపులు, వ్యాఖ్యలు ఎథిక్స్ కమిటీ పరిధిలోకి రావా? అని ఆయన సూటిగా ప్రశ్నించారు. అంతేకాకుండా, కౌశిక్ రెడ్డి వ్యవహారాన్ని స్పీకర్ సిఫార్సు చేసిన సమయంలో అసలు ఎథిక్స్ కమిటీయే మనుగడలో లేదని, అలాంటప్పుడు ఆ అంశాన్ని కమిటీకి ఎలా రెఫర్ చేస్తారని వేముల నిలదీశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో లబ్ధి పొంది ఇప్పుడు అదే పార్టీపై విమర్శలు చేస్తున్న కడియం శ్రీహరి వైఖరిని మాత్రమే కౌశిక్ రెడ్డి ఆక్షేపించారని, దీనిపై కక్షపూరితంగా వ్యవహరించడం కాంగ్రెస్ మార్క్ రాజకీయాలకు నిదర్శనమని ఆయన దుయ్యబట్టారు.

## ఆటో డ్రైవర్లకు గుడ్‌న్యూస్ చెప్పిన తెలంగాణ సర్కార్

ఆటో డ్రైవర్లకు తెలంగాణ సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. ఆటోరిక్షా డ్రైవర్లకు ప్రయోజనం కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పెట్రోల్, డీజిల్‌తో నడిచే ఆటోరిక్షాలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చేందుకు 'తెలంగాణ ఆటోరిక్షా ఎలక్ట్రిక్ కన్వర్షన్ స్కీమ్–2026'ను అమలు చేయాలని నిర్ణయించింది. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 18,766 పెట్రోల్, డీజిల్ ఆటోలను ఎలక్ట్రిక్ ఆటోలుగా మార్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ఇందుకోసం ఏకంగా రూ. 200 కోట్ల బడ్జెట్‌ను కేటాయిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఇంధన ధరలు, వాహన నిర్వహణ ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆటో డ్రైవర్లకు ఈ పథకం కొంత ఉపశమనం కలిగించే అవకాశం ఉంది. ఈ పథకం ద్వారా సంప్రదాయ ఇంధన వాహనాల స్థానంలో ఎలక్ట్రిక్ ఆటోల వినియోగం పెరగనుంది.

### తెలంగాణ వాసుల కోసం ఢిల్లీలో హెల్ప్‌లైన్!

నేపాల్‌ను భారీ వరదలు ముంచెత్తుతున్న నేపథ్యంలో, అక్కడ చిక్కుకున్న తెలంగాణ వాసులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్, కోఆర్డినేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రం ద్వారా బాధితులకు అవసరమైన సహాయ సహకారాలను అందించనున్నారు. ఈ కేంద్రం ద్వారా కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ, ఖాట్మండులోని భారత రాయబార కార్యాలయం, ఇతర ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపడుతున్నారు. క్షేత్రస్థాయి పరిస్థితులను ప్రభుత్వం నిశితంగా గమనిస్తోందని, బాధితుల విజ్ఞప్తులపై తక్షణమే స్పందిస్తామని అధికారులు తెలిపారు. నేపాల్‌లో ఉన్న తమ కుటుంబ సభ్యులు, యాత్రికులు, పర్యాటకులతో సంబంధాలు తెగిపోయిన వారు ఈ హెల్ప్‌లైన్ కేంద్రాలను సంప్రదించాలని ప్రభుత్వం సూచించింది. హెల్ప్‌లైన్ నంబర్లు: సహాయం అవసరమైన వారు రెసిడెంట్ కమిషనర్ పీ.ఎస్. వందన (9871999044), పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ సి.హెచ్. చక్రవర్తి (9949351270), లైజన్ ఆఫీసర్ జి. రక్షిత్ నాయక్ (9618597969) నంబర్లలో సంప్రదించాలని ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది.

## నేపాల్‌కు చైనా వార్నింగ్..

ఇంటర్నెట్ డెస్క్: నేపాల్‌కు ఎగువన మరో ముప్పు రూపుదిద్దుకుంటోందని చైనా తాజాగా హెచ్చరించింది. మరో మూడు రోజుల్లో నేపాల్‌లో మరో జలప్రళయం సంభవించే అవకాశం ఉందని పేర్కొంది. చైనా నీటి వనరుల శాఖ ప్రకటన ప్రకారం, ఛోచెన్ ఖోలా, పురెపు శాంగ్పో నదుల సంగమానికి దిగువన నీటి ప్రవాహానికి అడ్డంకి ఏర్పడంతో అక్కడ ఓ భారీ సరస్సు తయారైంది. కొండచరియలు లేదా మంచుచరియలు విరిగిపడి నదీ ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడిన సందర్భాల్లో ఇలాంటి సరస్సులు సహజంగా ఏర్పడుతుంటాయి. ఆ సరస్సులో గురువారం నాటికి 2 మిలియన్ ఘనపు మీటర్ల జలరాశీ ఉన్నట్టు చైనా గుర్తించింది. రాబోయే మూడు రోజుల్లో మరో మూడు మిలియన్ ఘనపు మీటర్ల నీరు చేరుకునే అవకాశం ఉందని తెలిపింది. చివరకు కట్ట తెగి దిగువన ఉన్న నదుల్లో వరద పోటెత్తే అవకాశం ఉందని హెచ్చరించింది.

## అల్ప పీడనం ఎఫెక్ట్..

బంగాళాఖాతంలో ఏర్పడబోయే అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రాబోయే 24 గంటల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆ మేరకు ఆ జిల్లాల వివరాలు విడుదల చేసింది. కాబట్టి వర్షాలు ఏఏ జిల్లాల్లో కురుస్తాయో ఇప్పుడు తెలుసుకుందాంతెలంగాణలో రైతంగానికి హైదరాబాద్ వాతావరణం కేంద్ర చల్లని కబురు చెప్పింది. రాష్ట్రంలో రాబోయే మూడు రోజులు పాటు వర్షాలు కురిసే సూచనలు ఉన్నట్టు తెలిపింది. వాతావరణ శాఖ ప్రకారం.. ప్రస్తుతం సగటు సముద్ర మట్టం వద్ద ఉన్న రుతుపవన ద్రోణి అమృత్‌సర్, అంబాలా, ముజఫర్‌నగర్, ఆగ్నేయ ఉత్తరప్రదేశ్‌లోని అల్పపీడన ప్రాంతం, రాంచీ, దిఘా మీదుగా ఆగ్నేయ దిశగా ఈశాన్య బంగాళాఖాతం వరకు విస్తరించి ఉందని.. గురువారం తెల్లవారుజామున 05:30 గంటల సమయంలో తెలంగాణ, రాయలసీమ సరిహద్దుల్లో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రస్తుతం దక్షిణ తెలంగాణ, దాని పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమై ఉంది. ఇది సముద్ర మట్టానికి సుమారు 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందిపశ్చిమ మధ్య వాయువ్య బంగాళాఖాతం, ఉత్తర ఆంధ్రప్రదేశ్ దక్షిణ ఒడిశా తీరాల్లో గతంలో కొనసాగిన మరో ఉపరితల ఆవర్తనం క్రమంగా కదిలి వాయువ్య బంగాళాఖాతం, బంగ్లాదేశ్ పరిసర ప్రాంతాలకు చేరింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో రాబోయే 24 గంటల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందిని తెలిపింది. ఈబోయే 24 గంటల్లో ఈ జిల్లాల్లో వర్షాలుతెలంగాణలోని పలు జిల్లాల్లో రాబోయే 24 గంటల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం, గంటకు 30 నుండి 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ముఖ్యం ఉత్తర, తూర్పు తెలంగాణలోని ఆదిలాబాద్ , కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ , నిజామాబాద్ , జగిత్యాల , పెద్దపల్లి , కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి , ములుగు , భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ , వరంగల్ , హన్మకొండ జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని తెలిపింది. పశ్చిమ తెలంగాణలోని ఈ జిల్లాల్లో వర్షాలు ఇక పశ్చిమ తెలంగాణలోని కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలతో పాటు హైదరాబాద్ , మేడ్చల్–మల్కాజ్‌గిరి , రంగారెడ్డి జిల్లా, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్ నగర్ జిల్లాల్లో మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.

### ఉత్తమ అధికారి ఇంట్లో ఏసీబీ సోదాలు సుమారు 100 కోట్ల అక్రమాస్తులు గుర్తింపు..!

తెలంగాణ పత్రిక ప్రతినిధి: భూపాలపల్లి జిల్లా భూగర్భ గనుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ) జయరాజు నివాసాలు, కార్యాలయాలపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు గురువారం మెరుపు దాడులు నిర్వహించి ఆయనను అరెస్టు చేశారు. ఈ తనిఖీల్లో సుమారు రూ. 100 కోట్ల విలువైన అక్రమాస్తులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. భూపాలపల్లి, హైదరాబాద్, సూర్యాపేట, తాండూరు సహా మొత్తం 12 ప్రాంతాల్లో ఏసీబీ బృందాలు ఏకకాలంలో సోదాలు చేపట్టాయి. బోడుప్పల్, కేపీహెచ్‌బీ, కీసర, సూర్యాపేట, తూప్రాన్, తుంగతుర్తి ప్రాంతాల్లో పలు ఫ్లాట్లు, ఓపెన్ ప్లాట్లు, వ్యవసాయ భూములు ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు. అలాగే రూ. 10 లక్షల నగదు స్వాధీనం చేసుకోగా, బ్యాంక్ ఖాతాల్లో రూ. 71 లక్షల నిల్వ ఉన్నట్లు తేలింది. ఇటీవల 'ఉత్తమ అధికారి'గా అవార్డు అందుకున్న జయరాజు వద్ద భారీ స్థాయిలో అక్రమాస్తులు బయటపడటం కలకలం రేపింది.

# పోలీసులకు రాఖీలు కట్టిన త్రివేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు







రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం : (తెలంగాణ పత్రిక )

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని త్రివేణి టాలెంట్ స్కూల్‌లో రాఖీ పండుగను పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు చందానగర్ పోలీస్ స్టేషన్ సిబ్బందికి, మియాపూర్ ట్రాఫిక్ పోలీసు అధికారులకు, ఆర్సీపురం పోలీస్ స్టేషన్ సిబ్బందికి రాఖీలు కట్టి తమ ఆప్యాయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పోలీసు సిబ్బందికి రాఖీలు కట్టి, స్వీట్లు అందజేసి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో ప్రజల రక్షణ కోసం నిరంతరం విధులు నిర్వహిస్తున్న పోలీసుల సేవలను విద్యార్థులు అభినందించారు. రాఖీ పండుగ విశిష్టత, అన్నాచెల్లెళ్ల అనుబంధం, పరస్పర ప్రేమాభిమానాలు, రక్షణ బాధ్యత వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేలా ఉపాధ్యాయులు వివరించారు. పండుగల ద్వారా విద్యార్థుల్లో మానవీయ విలువలు, సామాజిక బాధ్యత, సేవాభావం పెంపొందించడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పాఠశాల నిర్వాహకులు తెలిపారు. పోలీసు సిబ్బందితో కలిసి రాఖీ పండుగను జరుపుకోవడం విద్యార్థుల్లో ఆనందాన్ని నింపడంతో పాటు, పోలీసుల సేవల పట్ల గౌరవభావాన్ని మరింత పెంపొందించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు..

# 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం







భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 27

41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. తుకారామ్ రాథోడ్ సూచనల మేరకు, కొత్తగూడెం డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ప్రతాప్ కొత్తగూడెంలోని జిజిహెచ్లో అగర్వాల్ ఐహాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన నేత్రదాన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. ప్రతాప్ మాట్లాడుతూ, నేత్రదానం ద్వారా మరణానంతరం అంధుల జీవితాల్లో వెలుగులు నింపవచ్చని , సమాజంలోని ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. నేత్రదానానికి సంబంధించిన అపోహలు, వాస్తవాలు కార్నియా దానం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. నేత్రదానం పట్ల ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, ఎక్కువ మందిని నేత్రదానానికి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జి జి హెచ్ వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పి ఎం ఓ డా. తిరుమలరావు, అగర్వాల్ ఐ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నా రు. "నేత్రదానం -- మరణానంతరం మరొకరి జీవితంలో వెలుగులు నింపే మహాదానం"అనే సందేశాన్ని ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యక్రమంలో పిలుపునిచ్చారు.

# మారెళ్లపాడు ఎత్తిపోతల ప్రారంభించనున్న రాష్ట్ర మంత్రులు

-29న శనివారం జిల్లా పర్యటనకు రానున్న రాష్ట్ర మంత్రులు ఉత్తమ్, తుమ్మల, పొంగులేటి.
-హెలిపాడ్,ఎత్తి పోతల పథకం కెనాల్,సభా స్థలాన్నీ పరిశీలించిన కలెక్టర్ అంకిత్.
-పనులన్నీ సకాలంలో
-పూర్తిచేయాలి,పినపాక ఎమ్మెల్యే పాయంతో జిల్లా కలెక్టర్ అంకితం.





భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 27

అశ్వాపురం మండలంలోని మారెళ్లపాడు ఎత్తి పోతల పథకం ఈనెల 29న శనివారం ప్రారంభించనున్న నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు భారీ, మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి నలమడ ఉత్తమ్ కుమార్ రెడ్డి,వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు హాజరుకానున్నారు. సీతారామా ప్రాజెక్టుకు అనుసంధానంగా నిర్మించిన మారెళ్ల పాడు ఎత్తిపోతల పథకం పనులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లతో కలిసి గురువారం పరిశీలించారు. ముందుగా ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు భద్రాద్రి జిల్లా చేరుకునే అశ్వాపురం మండలంలోని బీ.జీ కొత్తూరు ప్రాంతంలోని హెలిపాడ్ ప్రాంతాన్ని నిశితంగా పరిశీలించారు. ఈ ప్రాంతంలో కొనసాగుతున్న పనులపై సలహాలు, సూచనలు అదికారులకు తెలియజేశారు. అదేవిధంగా మంత్రులు ప్రారంభించనున్న సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కాలువల పనుల్లో మారెళ్లపాడు ఎత్తి పోతల పథకం కెనాల్, గొందిగూడెం - జీ.కొత్తూరు పల్లె ప్రకృతి ముందుగల ప్రాంతంలోని సభా స్థలాన్నీ పరిశీలించారు.ఈ క్రమంలో అక్కడ కొనసాగుతున్న పనులను త్వరితగదిన పూర్తి చేయాలని అధికారులకు,సిబ్బందికి సూచించారు. పథకం ప్రారంభోత్సవ సందర్భంగా పనులతీరు, మంత్రుల పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడారు. మంత్రుల పర్యటన ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు చేపట్టాలని,ఏటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్నీ వసతులు కల్పించాలని పేర్కొన్నారు.సీతారామ ప్రాజెక్టును పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకు వచ్చి రైతులకు సాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లా కలెక్టర్ వెంట నీటిపారుదల శాఖ సీ ఈ శ్రీనివాస్ రెడ్డి,ఈ.ఈ వెంక టేశ్వరరావు, డీ.ఈ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



జగిత్యాల, తెలంగాణ పత్రిక,ఆగస్టు 27:

జగిత్యాల పట్టణంలో గల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల వేదిక వద్ద జరిగిన కార్యక్రమంలో విద్యార్థినులు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందికి రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. ఎన్. సంగీత రాణి,డా. డి. సుజాత,డా. జి. శ్రీలత మాట్లాడుతూ రక్షాబంధన్ పండుగ పరస్పర ప్రేమ, ఆత్మీయత, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యత,ఐక్యత,మానవతా విలువలను పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొనడంతో కళాశాలలో సోదరభావం, ఐక్యత, ఆత్మీయత వెల్లివిరిశాయి. కళాశాలలో రక్షాబంధన్ వేడుకలు నిర్వహించడం పట్ల అధ్యాపకులు,విద్యార్థినులు హర్షం వ్యక్తం చేశారు. కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ డా. కె. రామకృష్ణ మార్గదర్శకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి డా.ఎన్. సంగీత రాణి సమన్వయ కర్తగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రమోద్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ డా. జి. చంద్రయ్య, అధ్యాపకులు ప్రొ. వి. వరప్రసాద్, డా. యన్. వాసవి, జి. రామచంద్రమ్, ఎస్. మల్లికార్జున్, జి. నీరజ, డా. వి. జమునతో పాటు వివిధ విభాగాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, నూతన విద్యార్థినులు పాల్గొన్నారు.

# భూముల రీ-సర్వే వివరాలు పక్కాగా నమోదు చేయాలి - అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



ఇల్లంతకుంట, ఆగస్టు 27 తెలంగాణ పత్రిక

భూ భారతి కింద భూముల రీ-సర్వే వివరాలను పక్కాగా నమోదు చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అధికారులను ఆదేశించారు.ఇల్లంతకుంట మండలంలోని సిరికొండ గ్రామంలో భూ భారతి కింద రోవర్ యంత్రంతో భూముల రీ-సర్వే పనులు కొనసాగుతున్నాయి. గురువారం ఆయన క్షేత్రస్థాయిలో రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, అటవీ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. సర్వే విధానాన్ని పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో భూ భారతి కింద రీ-సర్వే పనులను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. గ్రామంలో సర్వేపై ముందుగా రైతులకు సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, తహసీల్దార్ సురేష్, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హైద్రాబాద్ లో మైన్స్ ఏడీ జయరాజ్ ఇంటిపై ఏసీబీ దాడులు



భూపాలపల్లి మైన్స్ ఏడీ బొజ్జ జయరాజ్ అక్రమ ఆస్తులు కలిగి ఉన్నారనే సమాచారంతో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్, సూర్యాపేట, తాండూరు సహా 12 ప్రాంతాల్లో ఏకకాలంలో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. జయరాజ్‌కు సంబంధించిన ఇళ్లు, కార్యాలయాలు, ఇతర అనుబంధ ప్రాంతాల్లో సోదాలు కొనసాగుతున్నాయి.

# రవీంద్రభారతిలో సర్పంచ్ పొట్టవత్తిని సతీష్‌కు ఘన సన్మానం



హైదరాబాద్,తెలంగాణ పత్రిక,ఆగస్టు 27:

హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో బీసీ టైమ్స్, జనాధికార సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన పద్మశాలి సర్పంచుల అభినందన సభ ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా,జగిత్యాల రూరల్ మండలం కన్నాపూర్ గ్రామ ఏకగ్రీవ సర్పంచ్ పొట్టవత్తిని సతీష్‌ను ఘనంగా సన్మానించారు.కేంద్ర ప్రభుత్వ జాయింట్ సెక్రటరీ పరికిపండ్ల నరహరి, ఐఏఎస్ చేతుల మీదుగా సతీష్ సన్మానం అందుకున్నారు.గ్రామ ప్రజల విశ్వాసంతో ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎన్నికై గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నందుకు గుర్తింపుగా ఈ అభినందన సభలో సతీష్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పొట్టవత్తిని సతీష్ మాట్లాడుతూ,తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న కన్నాపూర్ గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం మరింత బాధ్యతతో పనిచేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీ టైమ్స్, జనాధికార సంస్థల ప్రతినిధులు,పద్మశాలి సర్పంచులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని మృతికి పాఠశాల లో సంతాపం



తానూర్:27ఆగస్టు(తెలంగాణ పత్రిక)

మండలంలోని కొలూర్ గ్రామంలో బుధవారం విద్యుత్ షాక్‌తో ఆరవ తరగతి విద్యార్థిని స్నేహ మృతి చెందిన విషయం తెలిసిందే. గురువారం పాఠశాలలో విద్యార్థిని మృతికి విద్యార్థులు, ఉపాధ్యాయులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు.

# జిల్లాస్థాయి అట్యాపాట్య పోటీలలో మైనార్టీ స్కూల్ బాలురు 3 విద్యార్థుల ప్రతిభ



జిల్లాస్థాయి అట్యా పాట్య అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి సెలెక్షన్స్‌లో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ బాలురు 3 విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లాస్థాయి సెలెక్షన్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఎం.డి. షాయిద్, ఎం. శుశాంక్, అర్షవర్ధన్, సాత్విక్, ద్వారక్ తదితర విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ పి. చంద్రమోహన్ విద్యార్థులను అభినందించారు. క్రీడలతో పాటు విద్యలోనూ రాణించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు క్రీడా శిక్షణ అందించిన వ్యాయామ ఉపాధ్యాయులు అశోక్, మమత ప్రిన్సిపాల్ పి. చంద్రమోహన్ ప్రత్యేకంగా అభినందించారు. అలాగే పాఠశాల అధ్యాపకులు కూడా విద్యార్థులను అభినందిస్తూ, రాష్ట్రస్థాయి పోటీల్లో మరింత ప్రతిభ కనబరిచి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



## అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ



**తానూర్:27ఆగస్టు(తెలంగాణ పత్రిక)**

మండలం లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ముందస్తు రాఖి పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.అన్నా చెల్లెళ్ల అనుబంధానికి రాఖీ పండుగ ప్రతికగా నిలుస్తుందని పాఠశాల డైరెక్టర్ అరవింద్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వాగ్దేవి విద్యానికేతన్ హై స్కూల్ లో రాఖీ పండుగను విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థినులు తోటి విద్యార్థులకు రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఉషాకిరణ్మయి, కరస్పాండెంట్ అవినాష్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అధికారులకు రాఖీలు కట్టిన చిన్నారులు



**ఇల్లంతకుంట, ఆగస్టు 27 తెలంగాణ పత్రిక.**

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణీ నికేతన్ హైస్కూల్లో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం పాఠశాల ఆవరణలో విద్యార్థినులు ఉపాధ్యాయులకు రాఖీలు కట్టారు. అనంతరం విద్యార్థినులు పాక్స్ చైర్మన్ వెంకట రమణారెడ్డి, తహసీల్దార్ రాచకట్ల సురేష్, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మామిడి రాజు, పోలీస్ స్టేషన్లో ఎస్సై ఉపేంద్ర చారి మరియు సిబ్బందికి, ముస్కాన్ పేట సర్పంచ్ కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి, సహకార బ్యాంకు, తెలంగాణ గ్రామీణ బ్యాంకులలో అధికారులకు రాఖీలు కట్టి ఆశీర్వాదాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ అని, రాఖీ కట్టడం యొక్క విశిష్టతను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తూముకుంట్ల శ్రీనిధి, ఉపాధ్యాయినులు రేణుక, సుమంగళి, శోభ, కళ్యాణి, మహాలక్ష్మి, లావణ్య, సునంద, మౌనిక, జలజ, శాంత, పద్మ, సునీత, స్వాతి, ఉషారాణి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాజు, సంతోష్, రమేష్, తిరుపతి తదితరులు.

## మహాలక్ష్మి ఆలయంలో చోరీ



**తానూర్:27ఆగస్టు(తెలంగాణ పత్రిక)**

మండలంలోని మొగిలి గ్రామంలో మహాలక్ష్మి ఆలయంలో గుర్తు తెలియని దుండగులు బుధవారం రాత్రి చోరీ పాల్పడినట్లు ఎస్సై షేక్ జుబేర్ గురువారం తెలిపారు. ఆలయంలో హుండీ ని పగులగొట్టి అందులో ఉన్న నగదు అపహరించినట్లు చెప్పారు. ఉదయం పూజారి వచ్చి చూసేసరికి చోరీ విషయం బయటపడటంతో గ్రామ పెద్దలకు సమాచారం ఇచ్చారు. దీంతో వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటానాస్థలానికి చేరుకొని విచారణ చేశారు. క్లూస్ టీమ్ ఆధారాలు సేకరించింది. గ్రామ పెద్దలు, గ్రామస్తులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై షేక్ జుబేర్ తెలిపారు.

# మార్కెట్లో రాఖీ సందడి మహిళలతో కిటకిటలాడిన దుకాణాలు

**-ఆకట్టుకుంటున్న తిరొక్క రాఖీలు**

**తానూర్:27ఆగస్టు(తెలంగాణ పత్రిక)**

అన్నా చెల్లెళ్ల అనుకుందానికి ప్రతికగ నిలిచే రాఖీ పండుగను మన సంస్కృతిలో ఎంతో పవిత్రంగా భావిస్తారు. శుక్రవారం రాఖీ పౌర్ణమి కావడంతో మండలంలోని మార్కెట్ లో రహదారుల వెంట దుకాణాలు వెలిశాయి. ఈసారి సరికొత్త వెరైటీలతో రాఖీ



లు కళకళలాడుతున్నాయి. దీంతో పరిసరాలు ప్రధాన వీధుల గుండా స్వీట్ షాపులు దుకాణాలు సందడిగా మారాయి. వినియోగదారులు అభివృద్ధిలకు అనుగుణంగా వెరైటీలు రాఖీలను విక్రయిస్తున్నారు. మండల కేంద్రంలోని చౌరస్తా ప్రాంతంలో వెలిసిన రాఖీ సెంటర్లలో ఆయా గ్రామాల ప్రజలు ఇక్కడికి వచ్చి కొంటున్నారు. రంగుల దారాలు, రకరకాల పూసలు, వెండి రాఖీలు, ఫ్యాన్సీ రాఖీలకు అధికంగా గిరాకీ ఉందని వ్యాపారులు పేర్కొంటున్నారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలంటూ కల్వకుర్తిలో ధర్నా

**తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)**

రాష్ట్ర టీజీఇజెఎ పిలుపు మేరకు కల్వకుర్తి డివిజన్ కేంద్రంలోని మహబూబ్‌నగర్ చౌరస్తాలో ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పంచాయతీరాజ్, రెవెన్యూ, ఉపాధ్యాయ సంఘాలతో పాటు వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భ ంగా ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా పీఆర్సీ ని వెంటనే ప్రకటించి అమలు చేయాలని, పెండింగ్‌లో




ఉన్న 6 డీఏలను త్వరగా మంజూరు చేయాలని, సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు.అలాగే ఉద్యోగుల కోసం హెల్త్ స్కీమ్, హెల్త్ కార్డులను త్వరగా అందించాలని, పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల పాత బకాయిలను వెంటనే చెల్లించాలని, ఉద్యోగులకు సంబంధించిన మిగిలిన సమస్యలను కూడా తక్షణమే పరిష్కరిం చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో కల్వకుర్తి టియన్జిఓ అధ్యక్షుడు సురేష్, కార్యదర్శి ప్రమోద్ కుమార్, నాయకులు రజ నీకాంత్ రెడ్డి, యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు చిన్నయ్య, తెలంగాణ మైనార్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ అసోసియేట్ అధ్యక్షుడు అబ్దుల్ రవూఫ్, రాష్ట్ర కమిటీ సభ్యుడు టి. లింగం,తెలంగాణ మైనార్టీ ఎం ప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సయ్యద్ ఖాదర్, తదితరులు ధర్నాలో పాల్గొన్నారు.

# బంజారాల సంస్కృతీ వైభవానికి ప్రతీక 'తీజ్' ఉత్సవాలు

**-పాల్గొన్న కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ జెడ్పిటిసి దశరథ నాయక్...**

**తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)ఆగస్టు 27**

బంజారా సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే తీజ్ ఉత్సవాల ముగింపు వేడుకలు కడ్తాల్ మండల పరిధిలోని గానుగుమరల తండాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ జడ్పీటీసీ, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.తండాకు చేరుకున్న నాయకులకు స్థానిక సర్పంచ్ సేవ్య నాయక్, వార్డు సభ్యుడు శీను నాయక్ ఆధ్వర్యంలో బంజారా సంప్రదాయ పద్ధతిలో మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం సంత్ సేవాలాల్ మహారాజ్, జగదాంబ మేరమ్మ దేవతల చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. తీజ్ ఉత్సవాల్లో భాగంగా తండా యువతులు సంప్రదాయ లంబాడీ దుస్తులు, ఆభరణాలు ధరించి నెత్తిన తీజ్ బుట్టలను మోస్తూ నృత్యాలు చేశారు. వారితో కలిసి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,



దశరథ్ నాయక్ నృత్యం చేస్తూ సందడి చేశారు. దీంతో తండాలో పండుగ వాతావరణం నెలకొంది.

**విశ్వమానవ కళ్యాణాన్ని కాంక్షించే పండుగ తీజ్: జైపాల్ యాదవ్**

మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ గిరిజన తండాల ఆచారాలు, సంప్రదాయాలు ఎంతో పవిత్రమైనవని అన్నారు. ప్రకృతిని దైవంగా భావించే గిరిజనుల జీవన విధానం అందరికీ ఆదర్శమన్నారు. సకాలంలో వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండి దేశం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ గిరిజన యువతులు తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో తీజ్ పండుగను నిర్వహించడం గొప్ప విషయమన్నారు. తండాల అభివృద్ధి, గిరిజనుల ఆత్మగౌరవ పరిరక్షణ, హక్కుల సాధన కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు.

**సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణే ధ్యేయం: దశరథ్ నాయక్**



మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్ మాట్లాడుతూ ఆధునిక కాలంలోనూ బంజారా సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ భావితరాలకు అంది స్తున్న తండా ప్రజలను అభినందించారు. గిరిజనుల ఆత్మీయత, ఐక్యత, సంప్రదాయాలకు తీజ్ ఉత్సవాలు ప్రతిబింబంగా నిలుస్తున్నాయని అన్నారు. తెలంగాణ సాంస్కృతిక వైభవంలో తీజ్ ఉత్సవాలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. తండాల సమగ్ర అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన కోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం తీజ్ మహోత్సవాల్లో పాల్గొన్న జైపాల్ యాదవ్, జర్పుల దశరథ్ నాయక్‌లను తండా పెద్దలు, గిరిజన మేధావులు బంజారా సంప్రదాయ పద్ధతిలో శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల నాయకులు, తండా పెద్దలు, యువతీ యువకులు, కడ్తాల్ మండల ప్రజలు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

# 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సేవిస్తూ పట్టుబడిన ఇద్దరు వ్యక్తులు

**డీ-అడిక్షన్ సెంటర్‌కు తరలింపు.**

**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 27**

కొత్తగూడెం త్రీ టౌన్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సేవిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన ఇద్దరు వ్యక్తులపై చట్టపరమైన ప్రక్రియను పూర్తి చేసి, వారిని గౌరవనీయ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. మత్తు పదార్థాల వినియోగం నుంచి వారిని బయటకు తీసుకువచ్చి, సాధారణ జీవన విధానంలోకి తీసుకురావాలనే ఉద్దేశంతో గౌరవనీయ మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు వారిని డీ-అడిక్షన్ సెంటర్‌కు తరలించినట్లు ఎస్‌హెచ్‌ఓ తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌ఓ ఇంద్రసేన రెడ్డి మాట్లాడుతూ, యువత గంజాయి, ఇతర మత్తు




పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై తల్లిదండ్రులు తమ పిల్లలకు అవగాహన కల్పించాలని, వారి ప్రవర్తనపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలని కోరారు. అదేవిధంగా గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల విక్రయం, సరఫరా, రవాణా, వినియోగానికి పాల్పడే వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మత్తు పదార్థాలకు బానిసైన వారిని కేవలం శిక్షించడం మాత్రమే కాకుండా, అవసరమైన సందర్భాల్లో చికిత్స, పునరావాసం అందించడం ద్వారా వారిని తిరిగి సాధారణ జీవన విధానంలోకి తీసుకురావడానికి పోలీస్ శాఖ కృషి చేస్తుందని తెలిపారు. మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రజలు పోలీసులకు సహకరించాలని, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల అక్రమ విక్రయం, సరఫరా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్‌హెచ్‌ఓ ఇంద్రసేన రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# బీరుపూర్ మండల్ ఎమ్మార్పిస్ నూతన కమిటీలు ఎన్నిక

**బీరుపూర్, ఆగస్టు 27 (తెలంగాణ పత్రిక):**

జగిత్యాల జిల్లా బీరుపూర్ మండల గ్రామ స్థాయి నూతన కమిటీలను బీర్పూర్ ఎన్నికల మండల ఇంచార్జి సంగెపు ముత్తు మాదిగ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. బీర్పూర్ మండలం ఎమ్మార్పిస్ అధ్యక్షునిగా నారపాక ప్రభాకర్ మాదిగ అధికార ప్రతినిధి నారపాక లక్ష్మణ్ మాదిగ ప్రధాన కార్యదర్శి నేరెళ్ల లచ్చన్న మాదిగ ఏనుగుల రాజేందర్ మాదిగ ఉపాధ్యక్షుడు పడిగేల నరేష్ మాదిగ పడిగల ఆకాష్ మాదిగ పసుల మహేష్ మాదిగ కోశాధికారి పసుల గంగయ్య మాదిగ కార్యదర్శులుగా నారపాక శంకర్ మాదిగ తాటిపెల్లి దుబ్బయ్య మాదిగ సహాయ కార్యదర్శి దాసరి లచ్చన్న మాదిగ నక్క లచ్చన్న మాదిగ తాటిపల్లి మహేందర్ మాదిగ



ఎంఎస్పి బీర్పూర్ మండల అధ్యక్షునిగా నారపాక ఎల్లయ్య మాదిగ మండల అధికార ప్రతినిధి నారపాక దుబ్బయ్య మాదిగ ప్రధాన కార్యదర్శి కొల్లూరి లింగయ్య మాదిగ మండల అధ్యక్షుడు చందాల వెంకటేష్ మాదిగ కార్యదర్శులు పడిగెల చెన్నయ్య మాదిగ కోశాధికారి నారపాక దుబ్బయ్య మాదిగ కార్యవర్గ సభ్యులు ఆరెల్లి గంగయ్య మాదిగ తదితరులు

# సోదర భావానికి ప్రతీకగా రక్షాబంధన్

-నంగునూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో తపస్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు
-సోదర భావాన్ని, భారతీయ సంస్కృతి--సంప్రదాయాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత
-కత్తుల రాంరెడ్డి, తపస్ మండల అధ్యక్షుడు



నంగునూరు, ఆగస్టు 27(తెలంగాణ పత్రిక):
భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, నైతిక విలువలను భావితరాలకు అందించడంతో పాటు విద్యార్థుల్లో పరస్పర ప్రేమ, ఆప్యాయత, సోదర భావాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) సిద్దిపేట జిల్లా నంగునూరు మండల అధ్యక్షుడు కత్తుల రాంరెడ్డి అన్నారు. రక్షా బంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం నంగునూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో తపస్ మండల శాఖ ఆధ్వర్యంలో రక్షా బంధన్ వేడుకలను ఉత్సాహ భరిత వాతావరణంలో నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు కార్యక్రమాల్లో భాగస్వాములై పండుగను ఘనంగా జరుపుకున్నారు.

**రాఖీతో బంధం.. ఆప్యాయతతో అనుబంధం**

వేడుకల్లో భాగంగా విద్యార్థినులు తమ తోటి విద్యార్థులకు, పాఠశాల ఉపాధ్యాయులకు సంప్రదాయబద్ధంగా తిలకం దిద్ది రాఖీలు కట్టారు. అనంతరం మిఠాయిలు తినిపించి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. దీనికి ప్రతిగా విద్యార్థులు తమ అక్కాచెల్లెళ్లను ప్రేమగా, బాధ్యతగా చూసుకుంటామని ప్రమాణం చేశారు. వారి భద్రతకు అండగా నిలుస్తామని వాగ్దానం చేశారు. వారి ఉన్నత భవిష్యత్తుకు తమవంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులు ఒకరికొకరు బహుమతులు అందజేసుకుని తమ స్నేహానుబంధాన్ని చాటుకున్నారు. పాఠశాల ప్రాంగణాల్లో రాఖీల సందడి, విద్యార్థుల చిరునవ్వులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహం పండుగ వాతావరణాన్ని మరింత ఆహ్లాదకరంగా మార్చాయి. రక్షా బంధన్‌ను కేవలం అన్నాచెల్లెళ్ల బంధానికి మాత్రమే పరిమితం చేయకుండా, పరస్పర గౌరవం, ఆప్యాయత, బాధ్యతకు ప్రతీక అని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.

**నైతిక విలువలకు పునాది పాఠశాలే**

ఈ సందర్భంగా తపస్ నంగునూరు మండల అధ్యక్షుడు కత్తుల రాంరెడ్డి మాట్లాడుతూ, ఆధునిక జీవన విధానంలో మానవ సంబంధాలు, నైతిక విలువలు క్రమంగా బలహీన పడుతున్నాయని అవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో విద్యార్థి దశ నుంచే ప్రేమ, ఆప్యాయత, పరస్పర గౌరవం, బాధ్యత వంటి విలువలను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. రక్షాబంధన్ వంటి భారతీయ పండుగలు కుటుంబ బంధాల విలువను, పరస్పర బాధ్యతను విద్యార్థులకు అర్థమయ్యేలా చెప్పేందుకు మంచి అవకాశాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. పండుగల వెనుక ఉన్న సామాజిక, సాంస్కృతిక సందేశాలను విద్యార్థులకు తెలియజేయడం ద్వారా వారిలో విలువలతో కూడిన వ్యక్తిత్వ వికాసానికి బాటలు వేయవచ్చని అన్నారు. "ప్రభుత్వ పాఠశాలలు కేవలం పుస్తక జ్ఞానాన్ని అందించే కేంద్రాలు మాత్రమే కావు. విద్యార్థుల్లో సంస్కృతి, సంప్రదాయం, నైతిక విలువలు, సామాజిక బాధ్యత, మానవతా దృక్పథాన్ని పెంపొందించే వేదికలు కూడా. విద్యార్థులందరూ ఒకే కుటుంబ సభ్యుల్లా పరస్పరం ప్రేమతో, ఎలాంటి వివక్షకు తావు లేకుండా సోదరభావంతో మెలగాలి" అని ఆకాంక్షించారు.

**చదువుతో పాటు విలువల విద్య అవసరం**

విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు సామాజిక బాధ్యత, మానవీయ విలువలను నేర్పడం ఉపాధ్యాయుల ప్రధాన కర్తవ్యాలలో ఒకటని తపస్ నంగునూరు మండల ప్రధాన కార్యదర్శి బొజ్జ చంద్రకాంత్ అన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలంటే చిన్ననాటి నుంచే ప్రేమ, సహనం, పరస్పర గౌరవం, బాధ్యత వంటి విలువలను అలవర్చుకోవాలని సూచించారు. తపస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి సాంస్కృతిక, విలువల ఆధారిత కార్యక్రమాలు నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు. విద్యార్థులను సమాజ నిర్మాణంలో సానుకూల పాత్ర పోషించే పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని పేర్కొన్నారు.

**పాఠశాలల్లో పండుగ సందడి**

రక్షా బంధన్ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు, రంగు రంగుల రాఖీలతో పాఠశాలలకు రావడంతో పండుగ సందడి నెలకొంది. రాఖీ కట్టడం, మిఠాయిలు పంచుకోవడం, పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకోవడంతో విద్యార్థుల్లో ఆనందం వెల్లివిరిసింది. ఈ కార్యక్రమం ద్వారా అన్నాచెల్లెళ్ల అనుబంధంతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య ఆత్మీయత, పాఠశాలలో సమానత్వ భావన, పరస్పర గౌరవం మరింత బలపడేలా కార్యక్రమాన్ని నిర్వహించారు.

**ఉపాధ్యాయులు, నాయకుల భాగస్వామ్యం**

ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్, దాసరి సుధాకర్, నాగార్జున రెడ్డి, టి.కనకయ్య, మాదాసి రమేశ్, ప్రభాకర రావు, నర్మెట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు బీర కాయల తిరుపతి, అనుముల వీరేశం, గడీల శ్రీకాంత్, వెంకటేశం, యాదవ రెడ్డి, గోవర్ధన్, రాములు, శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, వీరారెడ్డి, లక్ష్మీ నరసయ్య, భాస్కర్ రెడ్డి, అనిల్, పరశురాములు, బాలకిషన్, సతీష్, మురళీధర్ రెడ్డి, బాలమల్లు, మహదేవ్, మన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయ బృందాలు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. బంధాలకు భరోసా.. సమాజానికి సందేశం రాఖీ అనేది కేవలం చేతికి కట్టే దారం కాదు---ప్రేమ, నమ్మకం, పరస్పర గౌరవం, బాధ్యతకు ప్రతీక. కుటుంబ బంధాలను బలోపేతం చేయడంతో పాటు సమాజంలో ప్రతి ఒక్కరూ ఒకరినొకరు గౌరవించుకోవాలనే సందేశాన్ని రక్షాబంధన్ అందిస్తుంది. నంగనూరు మండల ప్రభుత్వ పాఠశాలల్లో తపస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థుల్లో పండుగ ఆనందాన్ని నింపడంతో పాటు భారతీయ సంస్కృతి, మానవీయ విలువలు, సోదరభావం పట్ల అవగాహన పెంపొందించే కార్యక్రమంగా నిలిచాయి. "చదువుతో విజ్ఞానం.. సంస్కృతితో విలువలు.. సోదరభావంతో సమాజ వికాసం" అనే సందేశాన్ని ఈ వేడుకలు చాటిచెప్పాయి.

# ఎమ్మెల్యేపై అసత్య ప్రచారం

- వ్యక్తిపై కేసు నమోదు




ఇల్లంతకుంట, ఆగస్టు 27 తెలంగాణ పత్రిక
ఇల్లంతకుంట మండలం గాలిపెల్లి గ్రామానికి చెందిన బద్దం ఎల్లారెడ్డి అనే వ్యక్తి గత కొంతకాలంగా సోషల్ మీడియా వేదికగా ఎలాంటి ఆధారాలు లేకుండా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పై అసత్య ప్రచారం చేస్తున్నాడు.ప్రజలలో , పార్టీ కార్యకర్తలలో అనుమానాలు, ఆవేశం కలిగే విధంగా రెచ్చగొట్టే పోస్టులు పెడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా ప్రవర్తిస్తున్నాడని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, భాస్కర్ రెడ్డి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చెయ్యగా. ఫిర్యాదు మేరకు బద్దం ఎల్లారెడ్డిపై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఎస్సై ఉపేంద్ర చారి ఒక ప్రకటనలో తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇచ్చి పేదలను ఆదుకోవాలి: సిపిఎం నేత పిట్టల అర్జున్ డిమాండ్



తెలంగాణ పత్రిక దమ్మపేట ఆగస్టు 27
దమ్మపేట:ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, స్థానిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. దమ్మపేటలో నిర్వహించిన ప్రజా సమస్యల సర్వే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా పేదలకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. ఏ గ్రామానికి వెళ్లినా నివాస స్థలాలు, విద్య, వైద్యం వంటి మౌలిక వసతుల సమస్యలతో ప్రజలు అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. పాలకులు మారుతున్నా ప్రజల కష్టాలు మాత్రం తీరడం లేదని, ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే గత పాలకులకు పట్టిన గతే ఈ ప్రభుత్వానికి కూడా పడుతుందని హెచ్చరించారు. పేదల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 31న తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, మంగ, అంజలి, వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబిత సవరణను పారదర్శకంగా నిర్వహించాలి



-జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల, ఆగస్టు 27 (తెలంగాణ పత్రిక):
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నంలో చేపడుతున్న ఓటర్ల జాబిత సవరణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిబంధనల మేరకు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో సర్ ముసాయిదా గ్రామ సభలో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ సభల ద్వారా ఓటర్ల జాబితా వివరాలను ప్రజలకు చదివి వినిపించి పారదర్శకంగా పరిశీలన చేపడుతున్నామని తెలిపారు. ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా తరలివెళ్లిన మరణించిన ఓటర్ల వివరాలను సంబంధిత ఆధారాలతో నిర్ధారించిన అనంతరం నిబంధనల ప్రకారం జాబిత నుంచి తొలగించే ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ వివరాలపై ప్రజల నుంచి అభ్యంతరాలు ఉన్నట్లయితే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. 2002 నాటి ఓటర్ల జాబితతో మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీసులు జారీ చేస్తున్నామని సంబంధిత నోటీసులు వారం రోజుల్లో ఓటర్ల ఇళ్లకు చేరుతాయని నోటీసులు అందుకున్న వారు అందులో పేర్కొన్న గడువులోగా అవసరమైన ఆధారాలను సంబంధిత బిఎల్ఓ కు సమర్పించాలని తెలిపారు. ఆధార్ కార్డు కాకుండ రేషన్ కార్డు డ్రైవింగ్ లైసెన్స్ పాస్‌పోర్ట్ కుల ధృవీకరణ పత్రం తదితర గుర్తింపు పత్రాల్లో నిబంధనలకు అనుగుణంగా ఏదైనా ఒక పత్రాన్ని సమర్పించే అవకాశం ఉంటుందని తెలిపారు. నోటీసులో పేర్కొన్న తేదీన లేదా అంతకంటే ముందే అవసరమైన పత్రాలను సమర్పిస్తే పరిశీలన అనంతరం సంబంధిత ఓటరు వివరాలను ఆన్‌లైన్‌లో సరిచేసే చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ముఖ్యంగా పుట్టిన తేదీల్లో తప్పులు కుటుంబ సభ్యుల మధ్య వయస్సుకు సంబంధించిన అసాధారణ వ్యత్యాసాలు తెలుగు ఇంగ్లీష్ అనువాదంలో ఇంటి పేర్లు మారడం వంటి డేటా లోపాలను పరిశీలిస్తున్నామని అన్నారు. ఓటర్ల జాబితా సవరణలో అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు అనవసరంగా తొలగిపోకుండ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. అదే సమయంలో మరణించిన శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన వారి వివరాలను నిబంధనల ప్రకారం తొలగించేల చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజలు తమ ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని తమ పేరు లేదా కుటుంబ సభ్యుల పేర్లకు సంబంధించి ఏవైనా సందేహాలు అభ్యంతరాలు ఉంటే వెంటనే సంబంధిత బిఎల్ఓను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెట్పెల్లి ఆర్డీవో నరసింహారావు తహసీల్దార్ వరప్రసాద్ ఎంపిడివో బిఎల్ఓలు స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రజలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌లో వనమహోత్సవ సందడి

- పర్యావరణ పరిరక్షణకు పోలీసుల బాసట.. నాటిన వంద మొక్కలు
- పర్యావరణ పరిరక్షణలో మొక్కలు ఎంతో కీలకం
- ఏసీపీ సతీష్ బాబు

ఆత్మకూరు, ఆగస్టు 27: (తెలంగాణ పత్రిక):





పర్యావరణ పరిరక్షణలో మొక్కలు ఎంతో కీలకమని పరకాల ఏసీపి సతీష్ బాబు అన్నారు. తెలంగాణ వనమహోత్సవంలో భాగంగా ఆత్మకూరు పోలీస్‌స్టేషన్ ఆవరణలో గురువారం వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో, విద్యార్థుల్లో అవగాహన కల్పించడంతో పాటు పచ్చదనాన్ని పెంపొందించే లక్ష్యంతో పోలీస్‌స్టేషన్ పరిసరాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. పరకాల ఏసీపీ సతీష్‌బాబు ఆధ్వర్యంలో ఆత్మకూరు ఎస్‌హెచ్‌ఓ ఆర్. సంతోష్, ఎస్‌ఐలు తిరుపతి, లక్ష్మీనారాయణ, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు కలిసి సుమారు 100 మొక్కలను నాటారు. కొబ్బరి, మామిడి తదితర పండ్ల మొక్కలతో పాటు వివిధ రకాల మొక్కలను పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో నాటారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో మొక్కలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించి పెద్దవిగా పెంచే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటడం ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడంతో పాటు భవిష్యత్‌లో ప్రజలకు, పోలీస్ సిబ్బందికి పచ్చని నీడ అందించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వనమహోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటడం విశేషంగా నిలిచింది.

# రక్షా బంధన్!

-నేడే రాఖీపౌర్ణమి
-ప్రేమానురాగాలకు ప్రతీక రక్షాబంధం



తెలంగాణ పత్రిక, ఇల్లందు ఆర్సీ(ఆగస్టు27):

భారతీయ సంస్కృతిలో ప్రతీ పర్వదినం వెనుక ఒకగొప్ప ఆధ్యాత్మిక భావనతో పాటు మానవీయ విలువ దాగుంటుంది. అటువంటి కొన్ని పండుగల్లో రాఖీ పర్వదినానికి ప్రత్యేకస్థానం ఉంది. అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, విశ్వాసం, బాధ్యతలకు ప్రతీకగా నిలిచే రక్షాబంధనం కుటుంబ బంధాలను ఎంతగానో బలపరిచే పండుగగా బాసిల్లుతోంది. సోదరులు తమ సోదరీమణులకు అండగా నిలుస్తామని వారి జీవితంలోని కష్టనష్టాల్లో ఎల్లప్పుడూ తోడుగా ఉంటామనే బాధ్యతను రాఖీ పౌర్ణమి నాడు మరింతగా గుర్తుచేసుకుంటారు. రక్షా బంధన్ అంటే:రక్షా బంధనం అంటే రక్షణకు సంబంధించిన పవిత్ర బంధం అని అర్థం. సోదరి సోదరుడి మణికట్టుకు రాఖీ కట్టడం కేవలం ఒక దారం కట్టడం కాదు, ప్రేమ, ఆప్యాయత, పరస్పర విశ్వాసం బాధ్యతలను ఒకేముడిలో కట్టే గొప్ప సాంప్రదాయం. రాఖీ కట్టే సమయంలో తిలకం దిద్ది హారతి ఇచ్చి మిఠాయి తినిపించడం వంటి ఆచారాలు నేటికీ కొనసాగుతున్నాయి. సోదరుడి క్షేమాన్ని కోరుతూ సోదరి రక్షాబంధనం కడితే సోదరి జీవితంలో ఎలాంటి పరిస్థితి వచ్చినా తనవంతు అండగా ఉంటానని సోదరుడు నిలబడటం ఆనవాయితీ. రక్షాబంధనాన్ని కేవలం రక్తసంబంధానికే పరిమితం అయినవాళ్ళు కాకుండా ఆత్మీయంగా భావించే సోదరసోదరీమణులు కూడా రాఖీ పండుగను నేడు దేశవ్యాప్తంగా ఎంతో ఘనంగా కుటుంబసభ్యుల మధ్య ప్రేమానురాగాలతో జరుపుకుంటున్నారు. “నీకు నేను అండగా ఉంటాను నాకు నువ్వు అండగా ఉండు” అనే పరస్పర బాధ్యతే రాఖీ పండుగలోని అసలైన స్ఫూర్తి. పురాణగాథల్లో రక్షాసూత్రం:రక్షా సూత్రానికి సంబంధించి భారతీయ సంప్రదాయంలో అనేక పురాణ గాథలు ప్రచారంలో ఉన్న విషయం విదితమే. దేవేంద్రుడు శచీదేవి కథను కొన్నికథలు రక్షాబంధన్ వ్రతకథగా పేర్కొంటాయి. అదేవిధంగా శ్రీకృష్ణుడు ద్రౌపది సంబంధానికి సంబంధించిన కథ కూడా జనాల్లో ప్రాచుర్యంలో ఉంది. ఐతే రాఖీ పర్వదినానికి ఒకేఒక్క చారిత్రక ప్రారంభాన్ని నిర్ధారించడం అంత సులువుకాదనే చెప్పాలి. రక్షణతో పాటు బాధ్యత:నేటి సమాజంలో రాఖీ పండుగను కేవలం సోదరుడు సోదరిని రక్షించాలి అనే భావనకు పరిమితం చేయకుండా సోదరి కూడా అన్నాతమ్ముళ్ళకు మానసికంగా, భావోద్వేగంగా కుటుంబపరంగా అండగా నిలవాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉంది. ఆపదలో ఒకరికొకరు అండగా నిలవడ, కష్టసుఖాలను పంచుకోవడం, జీవితాంతం అనుబంధాన్ని కొనసాగించడం రాఖీపౌర్ణమి అందించే గొప్ప సందేశం. ప్రేమానుబంధానికి మించిన బహుమతి మరోటిలేదు నేటి ఆధునిక కాలంలో రాఖీతో పాటు ఖరీదైన వస్తువులు, బహుమతులను ఇచ్చిపుచ్చుకోవడం ఆనవాయితీగా మారింది. ఐతే నేటితరానికి తెలియనిదేంటంటే రక్షాబంధనం అసలైన విలువ బహుమతుల ధరలో లేదు, సోదరి ఎంతోప్రేమతో కట్టే చిన్న రక్షాసూత్రంలోనే రక్షాబంధనం అపారమైన విలువ దాగి ఉంది. భావమే రక్షాబంధనానికి విలువ: ఉద్యోగాలు, విద్య, వివాహాలు, విదేశీ అవకాశాల కారణంగా సోదరసోదరీమణులు వేర్వేరు ప్రాంతాల్లో నివసిస్తున్నప్పటికీ రాఖీ పండుగ మళ్ళీ వారిని భావోద్వేగంగా దగ్గరచేస్తోంది. ప్రత్యక్షంగా కలుసుకోలేనివారు ఫోన్, వీడియో కాల్, పోస్టు, కొరియర్ వంటి వాటిద్వారా కూడా రాక్షసూత్రాలను పంచుకుంటున్నారు. ఒక దారపు ముడి కాదు...మనసుల ముడి:ప్రతిఒక్కరూ గుర్తుంచుకోవాల్సింది రాఖీ పండుగ ఒక దారపు ముడికాదు మనసుల ముడి. ఇదొక బహుమతి కాదు. బాధ్యతకు గుర్తు. ఒక్కరోజు జరిగే వేడుక కాదు..జీవితాంతం నేనున్నానంటూ నిలిచే అనుబంధానికి ప్రతీక.

ప్రేమతో కట్టిన రాఖీ...
విశ్వాసంతో నిలిచే బంధం...
బాధ్యతతో సాగే అనుబంధం...
ఇదే రాఖీ పండుగ అసలు సిసలైన సారాంశం.

కథనం వ్రాసినవారు
మీ శశికుమార్
తెలంగాణ పత్రిక ఇల్లందు ఆర్సీ ఇంచార్జీ

# దమ్మపేటలో ఎస్ఐఆర్‌పై గ్రామసభ.. గ్రామస్తులకు అవగాహన

తెలంగాణ పత్రిక, దమ్మపేట, ఆగష్టు 27





ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభలు పెడుతున్న సందర్భంగా దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మరియు దమ్మపేట తహశీల్దార్ మద్దినేని మురళి, సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు అధ్యక్షతన దమ్మపేట పంచాయతీ పరిధిలో గల బి.ఎల్.ఓ లు, ఆశాలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులతో, గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బి.ఎల్.ఓ ల సూపర్వైజర్ జి. పి. ఓ నరసింహారావు మాట్లాడుతూ ప్రతీ బి.ఎల్.ఓ తో గత రెండు నెలలుగా సర్ పక్రియ చేపట్టిన పనుల వివరాలను సమావేశంలో చదివి వినిపించారు. అందులో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితా, తప్పుల సవరణ, అనర్హుల తొలగింపు, మరణించిన వారి పేర్లు, ఊరు మారిన వారి వివరాలు, డబల్ ఎంట్రీ ఒకరి కంటే ఎక్కువ ఓట్లు తదితర. తహశీల్దార్ మురళీ మాట్లాడుతూ అక్టోబరు 1 వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండే యువతకు కొత్త ఓటు నమోదు కోసం ఫారం-6 ద్వారా అవకాశం ఉంది అన్నారు, సర్ పక్రియలో ఊర్లో ఉండి ఫారం ఇవ్వని వాళ్ళ ఓట్లు పోయి ఉంటే వారు ఓటు నమోదు చేసుకోవచ్చు అన్నారు. తొలగించిన ఓట్లు వివరాలను పంచాయతీ కార్యాలయంలో అందుబాటులో ఉంచుతున్నాం అన్నారు. ఓటర్ల తొలగింపు తాలుఖా వివరాలను పార్టీల వారు జిరాక్స్ అడగగా ఇస్తాము అన్నారు. సర్పంచ్ రమాదేవి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు కీలకమైనది అని అర్హుల అయిన వారి ఓట్లు పోకుండా చూడాల్సిన బాధ్యత బి.ఎల్.ఓ లు, ప్రజా ప్రతినిధులు, అధికారులది అయిన మన అందరి పై ఉంది అన్నారు. ప్రతీ ఒక్కరు బాధ్యత కల్గి ఉండాలి అని, ఇప్పటికీ ప్రజలు ఫారంలు తెచ్చి ఇస్తున్నారు అని, పంచాయతీ పరిధిలో సుమారు 1500 ఓట్లు సర్ పక్రియలో భాగంగా తొలగించబడ్డవి అని, ప్రజలు బాధ్యతగా ఫారములు నింపి ఓటును పోకుండా జాగ్రత్త పడాలి అన్నారు. సమావేశంలో పాల్గొన్నవారు మాట్లాడుతూ సర్ పక్రియలో అవకాశం ఉంటే వీధి లో ఉన్న ఇండ్లలలో ఓటర్లను వరుస క్రమంలో వచ్చే విధంగా లిస్ట్ తయారు చేయాలి అని, జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఒక ఇంటిలో ఓట్లు పలు వార్డుల్లో, కొందరి ఓటు డబల్ ఉండటంతో రెండు వార్డుల్లో ఉన్న కారణంగా చాలా ఇబ్బందులు వచ్చాయి అని సరి చేయాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు. సమావేశంకు రాని బి.ఎల్.వో పై షోకాజ్ నోటీసు ఇవ్వాలని తహశీల్దార్ ఆదేశం జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు మాట్లాడుతూ 7 పోలింగ్ బూత్ లలో సర్ పక్రియలో చేసిన పనిలో బి,ఎల్.ఓ ల కృషి అభినందనీయం అన్నారు. ఇంచార్జీ కార్యదర్శి కొల్లు దుర్గారావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, ఉయ్యాల లక్ష్మీనారాయణ, ధర్మసోతు పద్మ, రావు గంగాధరరావు, చిన్నశెట్టి యుగంధర్, పాకనాటి శ్రీను, పసుమర్తి మల్లిఖార్జునరావు, దాసరోజు రామబ్రహ్మం, తాళ్ళ శంకర్, షేక్ గోరె, కారుమూరి సతీష్, అన్నవరపు నాగేంద్రరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మర్రిపల్లి ఉప సర్పంచ్, వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరిక

-కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..

వేములవాడ రూరల్, ఆగస్టు,27, తెలంగాణ పత్రిక.





వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామానికి చెందిన ఉప సర్పంచ్, పలువురు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు నచ్చే వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఒకవైపు ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుంటే, ఉనికి కాపాడుకోవడానికే బీజేపీ నాయకులు అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీపై బీజేపీ రాజకీయ విమర్శలు చేయడం సరికాదని, పేదలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలను గుర్తించాలని సూచించారు. గత పదేళ్ల కాలంలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, ఆ సమయంలో బీజేపీ నాయకులు ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు రెండూ ఒకే బాటలో పయనిస్తున్నాయని విమర్శించారు.తెలంగాణలో పేద ప్రజల కోసం ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తుంటే, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం ఏం చేసినా కోడిగుడ్డుపై ఈకలు పీకినట్లుగా బీజేపీ నేతలు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ నుండి పన్నుల రూపంలో కేంద్రానికి వెళ్తున్న నిధులకు అనుగుణంగా రాష్ట్రానికి నిధులు ఇవ్వడం లేదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రుల ఫోటోలు ఎక్కడైనా పెడుతున్నారా అని సూటిగా ప్రశ్నించారు. విమర్శలు చేసే ముందు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సన్న బియ్యం ఇవ్వాలని సవాల్ విసిరారు.దేశంలో నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరుగుతుంటే కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తోందని, చక్కెర ధరల పెంపునకు కేంద్రమే కారణమని ఆరోపించారు. యూరియా యాప్ బుకింగ్ విధానాన్ని నిన్నటి నుంచి కేంద్ర ప్రభుత్వమే తన చేతుల్లోకి తీసుకుందని, దీనిపై బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అనవసర రాజకీయం మానుకోవాలని, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు చేస్తున్న అసత్య ప్రచారాలను కాంగ్రెస్ శ్రేణులు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

# దమ్మపేటలో డిజిటల్ క్రాప్ సర్వేకు శ్రీకారం

-ప్రతి రైతు సాగు వివరాలు డిజిటల్‌గా నమోదు
-రైతులు ఏఈఓలను సంప్రదించి పంటల నమోదు పూర్తి చేసుకోవాలి

తెలంగాణ పత్రిక దమ్మపేట, ఆగస్టు 27





వానాకాలం--2026లో రైతులు సాగు చేసిన పంటల వివరాలను డిజిటల్‌గా నమోదు చేసేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో డిజిటల్ క్రాప్ సర్వే కొనసాగుతోంది. ఈ నెల 20వ తేదీ నుంచి మండలంలోని గ్రామాల్లో సర్వే ప్రారంభమైంది. ఏఈఓల పర్యవేక్షణలో సర్వే సిబ్బంది క్షేత్రస్థాయిలో పంటల వివరాలను నమోదు చేస్తున్నారు. డిజిటల్ క్రాప్ సర్వే ద్వారా రైతు పేరు, భూమి వివరాలు, సర్వే నంబర్, సాగు విస్తీర్ణం, సాగు చేస్తున్న పంట, పంట రకం, నీటి వనరు తదితర వివరాలను మొబైల్ యాప్‌లో నమోదు చేస్తారు. జిపిఎస్ ఆధారంగా పొలాన్ని గుర్తించి, అవసరమైన చోట పంటకు సంబంధించిన ఫొటోలను జియో ట్యాగింగ్‌తో నమోదు చేస్తారు. అనంతరం వివరాలను సర్వర్‌కు పంపించి అధికారులు పరిశీలించి ధృవీకరిస్తారు. రైతులకు ఉపయోగకరమైన డిజిటల్ రికార్డు పంటల సాగు వివరాలు ఖచ్చితంగా నమోదు కావడం ద్వారా ప్రభుత్వ వ్యవసాయ పథకాలు, పంటల కొనుగోళ్లు, పంట నష్టం, బీమా, సహాయ చర్యల్లో పారదర్శకత పెరిగే అవకాశం ఉంటుంది. అలాగే మండలం, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఏ పంట ఎంత విస్తీర్ణంలో సాగవుతుందనే వివరాలు అధికారులకు అందుబాటులోకి వస్తాయి. దీనివల్ల విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల అవసరాన్ని ముందుగానే అంచనా వేసేందుకు వీలవుతుంది. ప్రత్యామ్నాయ పంటల సాగుదారులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటలైన మినుము, పెసర, కంది, మొక్కజొన్న, వేరుశనగ, కూరగాయలు సాగు చేస్తున్న రైతులు తప్పనిసరిగా తమ పంటలను క్రాప్ బుకింగ్ చేయించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. రైతులు తమ సమీపంలోని ఏఈఓలను సంప్రదించి డిజిటల్ క్రాప్ సర్వే పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దమ్మపేట మండలంలో నిర్వహించిన క్షేత్రస్థాయి పరిశీలనలో ఏఈఓలు వినోద్ కుమార్, అను బాబు, సర్వే వాలంటీర్లు, మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు రవి కుమార్ పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యురాలు కల్పనకు సన్మానం

పాలకుర్తి/తొర్రూర్) తెలంగాణ పత్రిక (ప్రతినిధి)





పున్నం సారయ్య) ఎస్సీ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ జిల్లా కమిటీ సభ్యురాలు పంజా కల్పనను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొనుగోటి సోమేశ్వర్ రావు గురువారం ఘనంగా సన్మానించారు. కమిటీ సభ్యురాలిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆమెకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యల పరిష్కారానికి కల్పన కృషి చేయాలని ఆకాంక్షించారు. బాధితులకు న్యాయం జరిగేలా అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లాలని సూచించారు. కల్పన మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు జాటోత్ సురేష్ నాయక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో ఎస్ఐఆర్‌పై గ్రామసభ గ్రామస్తులకు అవగాహన

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగష్టు 27

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభలు పెడుతున్న సందర్భంగా గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం తహశీల్దార్ మారుతిరెడ్డి వివిధ గ్రామాల సర్పంచ్ అధ్యక్షతన పంచాయతీ పరిధిలో గల బిఎల్ఓ లు, ఆశాలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులతో, గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు ప్రతీ బిఎల్ఓ తో గత రెండు నెలలుగా సర్ పక్రియ చేపట్టిన పనుల వివరాలను సమావేశంలో చదివి వినిపించారు. అందులో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితా, తప్పుల సవరణ, అనర్హుల తొలగింపు, మరణించిన వారి పేర్లు, ఊరు మారిన వారి వివరాలు, డబల్ ఎంట్రీ ఒకరి కంటే ఎక్కువ ఓట్లు తదితర అంశాలపై తహశీల్దార్ మారుతి రెడ్డి మాట్లాడుతూ అక్టోబరు 1 వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండే యువతకు కొత్త ఓటు నమోదు కోసం ఫారం-6 ద్వారా అవకాశం ఉంది అన్నారు, సర్ పక్రియలో



ఊర్లో ఉండి ఫారం ఇవ్వని వాళ్ళ ఓట్లు పోయి ఉంటే వారు ఓటు నమోదు చేసుకోవచ్చు అన్నారు. తొలగించిన ఓట్లు వివరాలను పంచాయతీ కార్యాలయంలో అందుబాటులో ఉంచుతున్నాం అన్నారు. ఓటర్ల తొలగింపు తాలుఖా వివరాలను పార్టీల వారు జిరాక్స్ అడగగా ఇస్తాము అన్నారు ఆయా గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు కీలకమైనది అని అర్హుల అయిన వారి ఓట్లు పోకుండా చూడాల్సిన బాధ్యత బి.ఎల్.ఓ లు, ప్రజా ప్రతినిధులు, అధికారులది అయిన మన అందరి పై ఉంది అన్నారు. ప్రతీ ఒక్కరు బాధ్యత కల్గి ఉండాలి అని, ఇప్పటికీ ప్రజలు



ఫారంలు తెచ్చి ఇస్తున్నారు అని ప్రజలు బాధ్యతగా ఫారములు నింపి ఓటును పోకుండా జాగ్రత్త పడాలి అన్నారు. సమావేశంలో పాల్గొన్నవారు మాట్లాడుతూ సర్ పక్రియలో అవకాశం ఉంటే వీధిలో ఉన్న ఇండ్లలలో ఓటర్లను వరుస క్రమంలో వచ్చే విధంగా లిస్ట్ తయారు చేయాలి అని, జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఒక ఇంటిలో ఓట్లు పలు వార్డుల్లో, కొందరి ఓటు డబల్ ఉండటంతో రెండు వార్డుల్లో ఉన్న కారణంగా చాలా ఇబ్బందులు వచ్చాయి అని సరి చేయాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు కార్యదర్శులు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

-జగిత్యాల కలెక్టరేట్ ఎదుట ఉద్యోగుల మహా ధర్నాకు బీఆర్ఎస్ నేతల సంఘీభావం

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక)ఆగష్టు 27

ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ విభాగాల ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది గురువారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన మహా ధర్నా శిబిరాన్ని కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జెడ్పీ తొలి మాజీ చైర్‌పర్సన్ దావ వసంతతో కలిసి సందర్శించి ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లో ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందని, అయితే వెయ్యి రోజులు గడుస్తున్నా హామీల అమలుకు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. సమ్మె ఉద్యోగుల చివరి అస్త్రమని, న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఉద్యోగులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యోగులు కీలక పాత్ర పోషించారని, వారి హక్కులకు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా నిలిచారని అన్నారు. తెలంగాణలో స్థానికులకు 85 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. పీఆర్సీ



అనేది ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చే రాయితీ కాదని, అది వారి హక్కు అని జీవన్‌రెడ్డి అన్నారు. మార్కెట్ ధరలకు అనుగుణంగా పీఆర్సీ అమలు చేయాల్సి ఉండగా, పీఆర్సీతో పాటు ఆరు డీఏలు పెండింగ్‌లో పెట్టడం బాధాకరమన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సకాలంలో వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 600 మంది కంప్యూటర్ ఆపరేటర్లను తొలగించారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఉద్యోగాల కోసం సాధించుకున్నదని, కానీ ప్రస్తుత ప్రభుత్వం ఉన్న ఉద్యోగాలను తొలగించే పరిస్థితి తీసుకువస్తోందని విమర్శించారు. విద్యను ప్రాథమిక హక్కుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో నిర్దేశించారని జీవన్‌రెడ్డి గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో 600కు పైగా గురుకుల పాఠశాలలు ప్రారంభించామని, మండలానికి ఒక గురుకుల పాఠశాల ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం పాఠశాలలను మూసివేసి ఒకే చోటకు చేర్చే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు.

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల విధివిధానాలపై కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదన్నారు. ఓల్డ్ పెన్షన్ స్కీమ్ (ఓపీఎస్) అమలు చేయాలనే అంశంపై తాను శాసనమండలిలో మాట్లాడిన విషయాన్ని జీవన్‌రెడ్డి గుర్తు చేశారు. ఉద్యోగులు చెల్లిస్తున్న 10 శాతం, ప్రభుత్వం చెల్లిస్తున్న 10 శాతం నిధులు ఎక్కడికి వెళ్తున్నాయో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జాబ్ క్యాలెండర్ జాడ లేదని, కేవలం 17 వేల ఉద్యోగాలు భర్తీ చేసి 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోందని విమర్శించారు. స్మార్ట్ రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల వివరాలకు బదులుగా కేవలం కుటుంబ యజమాని పేరు ఉండటం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,మంత్రి ఉత్తమ్ ఫొటోలు మాత్రమే ఉండటాన్ని ప్రస్తావిస్తూ, రేషన్ కార్డులు కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ కార్డుల మాదిరిగా కనిపిస్తున్నాయని వ్యాఖ్యానించారు. జగిత్యాల గడ్డపై ప్రారంభమైన అనేక ఉద్యమాలు విజయవంతమయ్యాయని జీవన్‌రెడ్డి అన్నారు. ఉద్యోగులు, యువతతో పెట్టుకున్న ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి పోవాలి కేసీఆర్ రావాలి అనే నినాదం జగిత్యాల గడ్డపై పుట్టిందని అన్నారు. రాబోయే బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారంపైనే కేసీఆర్ మొదటి సంతకం చేస్తారని జీవన్‌రెడ్డి అన్నారు. విశ్రాంత ఉద్యోగులను సైతం రోడ్లపైకి తీసుకువచ్చిన ప్రభుత్వానికి చీకటి రోజులు తప్పవని హెచ్చరించారు.

# జగిత్యాల మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో విఫలం

జగిత్యాల టౌన్, ఆగస్టు 27 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణంలోని తహసీల్ చౌరస్తా టవర్ నుండి గంజ్ చౌరస్తా వరకు గల రోడ్డు డ్రైనేజీలు గత 35 సంవత్సరాల క్రితం కట్టిన డ్రైనేజ్ రోడ్డు చెడి పోవడంతో జిల్లా కలెక్టర్ కు మాజీ కౌన్సిలర్ అనుమండ్ల జయశ్రీ లేఖలో పిర్యాదు చేశారు. తహసీల్ చౌరస్తా రోడ్డులో మోచీ సంఘం నుండి టవర్ బిటి రోడ్డు పార్క్ ప్రక్క సంధిలో బిటి రోడ్డుకు ఒకే టెండర్ కాగా కాంట్రాక్టర్ పార్క్ పక్కన సందిలోనే రెండు బిట్లు కలిపి కంప్లీట్ చెసినట్లు తెలిసిందని అన్నారు. కేవలం రోడ్డు మాత్రమే కాకుండ డ్రైన్ల నిర్మాణంకు టెండర్ పిలవక పోవడంతో తర్వాత డ్రైన్లు చేయడానికి మల్లి రోడ్లను తవ్వాల్సిన పరిస్థితి ఉందని రోడ్లతో పాటు డ్రైన్లు కూడ టెండర్ పెట్టాలని తెలిపారు. రోడ్లకు సంబందించి గత 8 సంవత్సరాల నుండి దరఖాస్తులు ఇచ్చిన ఇప్పటికి మున్సిపల్ అధికారుల పాలకపక్ష



సభ్యుల నిర్లక్షానికి నిదర్శనం అని ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా ఏర్పడి దాదాపు 9 సంవత్సరాల గడుస్తున్న పట్టణ నడిబొడ్డున ముఖ్యమైన రోడ్లను డ్రైనేజ్ నిర్మాణాలు చేయకపోవడం బాధకరం అని మండిపడ్డారు. మున్సిపాలిటి వందల కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని అధికారుల లెక్కలు ప్రజా ప్రతినిదుల మాటలు కేవలం పేపర్లకు మాటలకే పరిమితం అయ్యిందని తెలిపారు. పట్టణ ప్రజలు కట్టే పన్నులతో నడిచే మున్సిపాలిటీ కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో పూర్తిగా విఫలం అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. డబుల్ బెడ్రూంలను పర్యవేక్షణ కొన్ని అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కొరకు మినిష్టర్ వచ్చిన సందర్భంలో హుటాహుటిన కలెక్టర్ అప్రూవల్ లేకుండ కమీషనర్ ఇంజనిరింగ్ అధికారులకు తెలియకుండ పాలకవర్గం కొన్ని పొరపాట్లు చేసిందని వాపోయారు. మున్సిపాలిటీ అధికారులు ఇప్పటికైనా దృష్టి సారించి రోడ్లు డ్రైనేజీ నిర్మాణాలకు వెంటనే టెండర్ పూర్తి చేసి నిర్మాణాలు చేపట్టాలని ఆమె కోరారు.

## అధిక వడ్డీలకు రుణాలు ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగులను మోసం చేసేవారిని ఉపేక్షించేది లేదు

-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 27

ప్రజల ఆర్థిక పరిస్థితులను ఆసరాగా చేసుకుని అధిక వడ్డీలకు రుణాలు ఇచ్చి, అనంతరం అధిక మొత్తాలను వసూలు చేస్తూ ఇబ్బందులకు గురిచేసే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ హెచ్చరించారు. అధిక వడ్డీలకు రుణాలు ఇచ్చి, రుణాలు చెల్లించలేని పరిస్థితుల్లో ప్రజలను బెదిరించడం, వేధింపులకు గురిచేయడం వంటి చర్యలకు పాల్పడే వ్యక్తులపై పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిపారు. ప్రజలు తమ ఆర్థిక అవసరాల కోసం ప్రైవేట్ వ్యక్తుల వద్ద రుణాలు తీసుకునే విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రుణం తీసుకునే ముందు వడ్డీ, తిరిగి చెల్లింపు విధానం తదితర వివరాలను పూర్తిగా తెలుసుకోవాలని తెలిపారు. అదేవిధంగా



ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగ యువతను ప్రలోభాలకు గురిచేసి, వారి నుంచి డబ్బులు వసూలు చేసే మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి ముందస్తుగా డబ్బులు వసూలు చేసే వ్యక్తుల మాటలు నమ్మవద్దని, ఉద్యోగాల కోసం ఎటువంటి ముందస్తు చెల్లింపులు చేయవద్దని తెలిపారు. ఉద్యోగాలకు సంబంధించిన వివరాలను సంబంధిత సంస్థల అధికారిక మార్గాల ద్వారా నిర్ధారించుకోవాలని సూచించారు. ఉద్యోగాలు, ఇతర ఆర్థిక ప్రయోజనాల పేరుతో వచ్చే అనుమానాస్పద ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, సోషల్ మీడియా ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఓటిపిలు, పాస్‌వర్డ్‌లు వంటి వ్యక్తిగత, ఆర్థిక సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. అక్రమంగా అధిక వడ్డీలు వసూలు చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తు, ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగులను మోసం చేస్తున్న వ్యక్తుల గురించి సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా పోలీసు అధికారులకు తెలియజేయాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మోసపూరిత కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## మోడల్ స్కూల్ ను తనిఖీ చేసిన

-తహసిల్దార్ వనజ నాయక్



ఓదెల ఆగస్టు 27 తెలంగాణ పత్రిక

ఓదెల మోడల్ స్కూల్ ను గురువారం ఆకస్మిక తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్ ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ ట్రైని తహసిల్దార్ బి వనజా నాయక్ పాఠశాలలో ఉన్న వంటగదిని, వంట సరుకులు, స్టోర్ రూమ్లను పరిశీలించారు. వంట సరుకుల నాణ్యతను, విద్యార్థులు భోజనం చేసే హాలును పరిశీలించి వంట చేసే నిర్వాహకులకు తగు సూచనలు ఇచ్చారు. నాణ్యతలేని సరుకులను వంటకు ఉపయోగించొద్దని నూతన మెనూ ప్రకారమే భోజనం నిర్వహిస్తున్నారా లేదా అని విద్యార్థులను వంట చేసే నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులు చుట్టూ ఉన్న పరిసరాలను కూడా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేటట్లు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



తెలంగాణ పత్రిక దమ్మపేట ఆగస్టు 27

హైదరాబాద్: అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజల కష్టాలను తీర్చడమే ధ్యేయంగా గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నిరంతరం శ్రమిస్తున్నారు. ముఖ్యంగా నిరుపేద కుటుంబాలకు మెరుగైన వైద్య సహాయం అందించడంలో ఆయన ప్రత్యేక చొరవ చూపుతున్నారు.

?నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు చెందిన బాధితుల నుంచి సేకరించిన 78 ముఖ్యమంత్రి సహాయనిధి దరఖాస్తులను గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో సంబంధిత అధికారులకు స్వయంగా అందజేశారు. ప్రధానాంశాలు: ఆర్థిక భారం తగ్గింపే లక్ష్యం: ఖరీదైన వైద్య చికిత్సల వల్ల పేద కుటుంబాలపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించడానికే ఈ సహాయం అందిస్తున్నారు. నిరంతర సేవలు: స్థానిక క్యాంపు కార్యాలయంలో నిరంతరం బాధితుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తూ, ఆన్లైన్ నమోదు ప్రక్రియ వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. స్వయంగా పర్యవేక్షణ: సమస్యలను కేవలం స్థానిక పరిధిలోనే కాకుండా, స్వయంగా ప్రభుత్వ ఉన్నతాధికారులు మరియు కార్యాలయాల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారమయ్యేలా కృషి చేస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో అందేలా తన వంతు బాధ్యతను నిబద్ధతతో నెరవేరుస్తున్నానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## తీజ్ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ రూరల్, ఆగస్టు, 27, తెలంగాణ పత్రిక.

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో నిర్వహించిన తీజ్ పండుగ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన మహిళలు, యువతులతో కలిసి సంప్రదాయ తీజ్ ఉత్సవాల్లో పాల్గొని వారికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

# ఉచిత పోలీస్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**– సిఐ దామెర సుధాకర్**

జగిత్యాల, ఆగస్టు 27 (తెలంగాణ పత్రిక):

కృషి పట్టుదల ఉంటే మనం అనుకున్న లక్ష్యాన్ని సాధించగలుగుతామని జగిత్యాల రూరల్ సిఐ దామెర సుధాకర్ అన్నారు. వాల్మీకి ఆవాసం సేవా భారతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పోలీసు శిక్షణ శిబిరాన్ని రూరల్ సీఐ సుధాకర్ సందర్శించి అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. ప్రణాళికాబద్ధంగా చదవడంతో పాటు శారీరక కార్యక్రమాలను నిరంతరంగా కొనసాగించినట్లయితేనే పోటీ పరీక్షలో విజయం సాధించగలుగుతారని వివరించారు. మూడు నెలల కాలంలో ఎలాంటి ఆకర్షణలకు లోనుకాకు ండా ఉద్యోగం సాధించాలనే పట్టుదల ఉండాలన్నారు. పోలీసు వృత్తి అనేది సమాజంలో ఒక బాధ్యత గల ఉద్యోగం అని దీన్ని సాధించడానికి శారీరక శ్రమతో పాటు విషయ పరిజ్ఞానం క్రమశిక్షణ కఠోర





శ్రమ కూడా అవసరమని తెలిపారు. ఎంతో మంది గ్రామీణ యువకులకు పోలీస్ ఉద్యోగం మీద మక్కువ ఉన్నప్పటికీ ఆర్థిక భారంతో కూడిన కోచింగ్ తీసుకోలేని పరిస్థితిలో వారి పోలీస్ ఉద్యోగం కల నెరవేరడం లేదన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో వాల్మీకి ఆవాసం ద్వారా హైదరాబాద్ స్థాయిలో శిక్షణ ఇస్తున్నారని దీన్ని సద్వినియోగం చేసుకొని పోలీసు ఉద్యోగం సాధించాలని ఆకాంక్షించారు. దేశ సేవ సమాజ సేవ చేయాలనే ఉద్దేశంతో శిక్షణ పొందడానికి వచ్చిన యువకులు క్రమశిక్షణతో ప్రణాళికాబద్ధంగా చదువుకొని లక్ష్యాన్ని సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సేవా భారతి జిల్లా అధ్యక్షుడు సుబ్రహ్మ ణ్యం వాల్మీకి ఆవాస కార్యదర్శి మదన్మోహన్రావు కమిటీ సభ్యులు సంపూర్ణచారి చంద్రశేఖర్ బొమ్మెర సత్యనారాయణ సురేష్ సుమన్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలతో కిటకిటలాడిన రాఖి దుకాణాలు

**–ఆకట్టుకుంటున్న తిరొక్క రాఖీలు**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక 27ఆగస్టు

అన్నా చెల్లెళ్ల అనుకుందానికి ప్రతికగ నిలిచే రాఖీ పండుగను మన సంస్కృతిలో ఎంతో పవిత్రంగా భావిస్తారు. శుక్రవారం రాఖీ పౌర్ణమి కావడంతో మండలంలోని మార్కెట్ లో రహదారుల వెంట దుకాణాలు వెలిశాయి. ఈసారి సరికొత్త వెరైటీలతో రాఖీలు కళకళలాడుతున్నాయి. దీంతో పరిసరాలు ప్రధాన వీధుల గుండా స్వీట్ షాపులు దుకాణాలు సందడిగా మారాయి. వినియోగదారులు అభివృద్ధి





లకు అనుగుణంగా వెరైటీలు రాఖీలను విక్రయిస్తున్నారు. మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా ప్రాంతంలో వెలిసిన రాఖీ సెంటర్లలో ఆయా గ్రామాల ప్రజలు ఇక్కడికి వచ్చి కొంటున్నారు. రంగుల దారాలు, రకరకాల పూసలు, వెండి రాఖీలు, ఫ్యాన్సీ రాఖీలకు అధికంగా గిరాకీ ఉందని వ్యాపారులు పేర్కొంటున్నారు

# ప్రతి ఒక్కరూ సమగ్ర ఓటర్ సవరణలో భాగస్వామ్యం కావాలి

**–ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల, ఆగస్టు 27 (తెలంగాణ పత్రిక):

ఓటర్ జాబిత ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామంలో సర్ కార్యక్రమంపై ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొన్నారు. నూతన ఓటర్ల నమోదు ఫారం 6 ఓటర్ లిస్ట్ సవరణ ఫారం 8 అభ్యంతరాలకు ఫారం 7 ద్వారా అవగాహన కల్పిస్తూ నిర్వహించిన గ్రామ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గంలో 81వేల ఓట్లు నమోదు కాలేదని ప్రజా ప్రతినిధులు అధికారులు బాధ్యత తీసుకొని ఓటరు మ్యాపింగ్ చొరవ చూపాలని అన్నారు.





తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఓటరు జాబితా సవరణ కోసం మ్యాపింగ్ కోసం ప్రతి వార్డు గ్రామ సభ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఓటు జాబితలో ప్రజలు వారి ఓటు లేనిచో సంబంధిత ధ్రువ పత్రాన్ని బిఎల్ఓ లకు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రెసిడెంట్ గాజంగి నందయ్య శ్రీనివాస్, ఆర్డీఓ మధుసూదన్, ఎమ్మార్వో రామ్మోహన్, ఎంపిడిఓ విజయ లక్ష్మీ, దామోదర్ రావు, ఉప సర్పంచ్ బాలే శ్రీనివాస్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కర్కాలలో సీజ్ చేసిన ఇసుకకు వేలం

**-రూ.3,88,900లకు 22 కుప్పల విక్రయం**

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

తొర్రూరు మండలం కర్కాల గ్రామంలో అధికారులు సీజ్ చేసిన ఇసుక కుప్పలకు గురువారం బహిరంగ వేలం నిర్వహించారు. ఈ వేలం పాటకు గ్రామంతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు ఆసక్తిగా హాజరయ్యారు. మొత్తం 27 మంది వేలం పాటలో పాల్గొన్నారు. అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన వేలం ప్రక్రియలో సీజ్ చేసిన ఇసుకను మొత్తం 22 కుప్పలుగా విభజించి వేలం వేశారు.



వేలంలో పాల్గొన్న వారిలో 22 మంది ఒక్కో ఇసుక కుప్ప చొప్పున దక్కించుకున్నారు. పోటీ వాతావరణంలో జరిగిన వేలం ద్వారా ప్రభుత్వానికి మొత్తం రూ.3,88,900 ఆదాయం సమకూరింది. ఇసుక అక్రమ రవాణా, అనుమతులు లేకుండా నిల్వ చేయడం వంటి చర్యలపై అధికారులు చేపట్టిన చర్యల్లో భాగంగా సీజ్ చేసిన ఇసుకకు నిబంధనల మేరకు వేలం నిర్వహించినట్లు తహసీల్దార్ కార్యాలయం వెల్లడించింది. వేలం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. వేలం ద్వారా వచ్చిన మొత్తాన్ని ప్రభుత్వ ఖాతాకు జమ చేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ మేరకు వేలం వివరాలను ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలకు తెలియజేయాలని తొర్రూరు తహసీల్దార్ కోరారు.

# టేకులగడ్డ తండాలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



బొంరాస్ పేట్ (తెలంగాణ పత్రిక):

బొంరాస్‌పేట్ మండలం టేకులగడ్డ తండా అంగన్‌వాడీ కేంద్రంలో రక్షాబంధన్ (రాఖీ పౌర్ణమి) వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కాచెల్లెళ్లు, అన్నదమ్ముల మధ్య ప్రేమానురాగాలు, ఆత్మీయత, పరస్పర రక్షణకు ప్రతీకగా రక్షాబంధన్ పండుగ నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు. రాఖీ కట్టడం ద్వారా ఒకరికొకరు అండగా నిలవడం, సోదరభావాన్ని పెంపొందించుకోవడం ఈ పండుగ ప్రత్యేకత అని వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌తో పాటు అంగన్‌వాడీ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లులు పాల్గొన్నారు. చిన్నారులు ఉత్సాహంగా రాఖీలు కట్టుకుని, పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా రక్షాబంధన్ పండుగ యొక్క ప్రాధాన్యతను పిల్లలకు వివరించారు. కుటుంబాల్లో ప్రేమ, ఆప్యాయతలతో పాటు సమాజంలో ఐక్యత, సోదరభావం, పరస్పర సహకారం పెంపొందించుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంతో చిన్నారుల్లో పండుగల పట్ల ఆసక్తి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందిందని తల్లిదండ్రులు తెలిపారు. కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య కొనసాగింది.



## మండల స్థాయి ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశం




ఓదెల ఆగస్టు 27 తెలంగాణ పత్రిక

ఓదెల మండల పరిధిలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ వై రమేష్ అధ్యక్షతతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో తొలిమెట్టు ఎఫ్. ఎల్. ఎన్. మరియు ఎల్.ఐ.పి. ల పైన చర్చి నిర్వహించారు ఎఫ్ఆర్ అదేవిధంగా పాఠశాలలకు సంబంధించిన యు డైస్ మరియు అపార్, ఎఫ్ ఆర్ ఎస్ హాజరు శాతం సకాలంలో వేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు పాఠశాల వారీగా పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పాఠశాలలకు పంపిణీ చేసిన షూస్ మరియు నోట్ బుక్స్ టెక్స్ట్, బుక్స్ వర్క్ బుక్స్, సంబంధించిన వివరాలపై చర్చించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తో పాటు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పిఆర్పిలు ఎమ్మార్పీ సిబ్బంది తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మరణించి జీవిద్దాం - మానవత్వంతో అమరత్వం సాధిద్దాం: డాక్టర్ పరికిపండ్ల అశోక్




కొత్తగూడెం: ఆగస్టు 27(తెలంగాణ పత్రిక)

మానవత్వంతో అమరత్వం సాధించవచ్చని, మరణానంతరం కూడా జీవించవచ్చని తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల సంఘం (ఙజూదీణూ) రాష్ట్ర సహాధ్యక్షులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ పేర్కొన్నారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు (ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 8 వరకు) సందర్భంగా గురువారం కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఙజూదీణూ ఆధ్వర్యంలో నిర్వహించిన నేత్ర, అవయవదాన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు."నేత్రదానంతో మరో జీవితకాలం ఈ ప్రపంచాన్ని చూద్దాం, అవయవదానంతో ఆరిపోతున్న జీవితాలకు వెలుగునిద్దాం, పార్థివ దేహదానంతో భావి వైద్యులకు గురువుగా నిలుద్దాం, చనిపోయిన తర్వాత చిరంజీవులుగా జీవిద్దాం" అని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి మనిషి మరణానంతరం పార్థివ దేహాన్ని కాల్చి బూడిద పాలు చేయడం, మట్టిలో పాతి మట్టిపాలు చేయడం కంటే... నేత్రదానం చేసి మరో ఇద్దరికి చూపును ప్రసాదించడం, మెడికల్ కళాశాలకు దేహాన్ని దానం చేసి వైద్య విద్యార్థులకు గురువుగా నిలవడం గొప్ప మానవతా కార్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రావణ బోయిన నరసయ్య, గణేష్ మున్నూరు కాపు, మల్లెల రామనాథం, బిర్రు నరసింహారావు, కైకెల్లి సైమన్, వంగర సీతారాములు, సయ్యద్ అలీ మహమ్మద్, సఫదర్ బెగ్ తదితరులు పాల్గొని అవయవదాన ప్రతిజ్ఞ చేశారు. అనంతరం నేత్ర, అవయవదానంపై రూపొందించిన సుమారు 1000 కరపత్రాలను ఆర్టీసీ బస్టాండ్ లో వివిధ ప్రాంతాలకు ప్రయాణిస్తున్న ప్రయాణికులకు పంపిణీ చేసి ప్రచారం నిర్వహించారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో రక్షక బంధన్

పాలకుర్తి/తొర్రూర్ (తెలంగాణ పత్రిక ప్రతినిధి పున్నం సారయ్య



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ( ఏబీవీపీ) తొర్రూరు శాఖ ఆధ్వర్యంలో రక్షాబంధన్ పర్వదినం సందర్భంగా ఈరోజు తొర్రూరు పట్టణంలో ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యా సంస్థల్లో విద్యార్థులకు రాఖీలు అందించి నువ్వు నాకు రక్షా -నేను నీకు రక్షా -మనమంతా దేశానికి , ధర్మానికి రక్షా అనే మంత్రాన్ని జపిస్తూ రాఖీలు కట్టించడం జరిగింది. ఈసందర్భంగా ఏబీవీపి తొర్రూరు మండల కన్వీనర్ చిలుక మనోజ్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి లో రక్షాబంధన్ కు పవిత్రమైన స్థానం ఉంది అని తెలిపారు. వేద కాలం నుంచి రక్షా భందన్ పర్వదినం సందర్భంగా సోదరులకు సోదరీమణులు రాఖీలు కట్టి రక్షణ కోరడం ఆనవాయితీగా వస్తోంది అని తెలిపారు. విదేశీ విష సంస్కృతి కి అలవాటు పడి నేడు కొంతమంది స్వదేశీ సంస్కృతి సాంప్రదాయాలను మరిచిపోయి విచ్చలవిడి జీవితాల్ని గడుపుతూ తమ జీవితాలను బలి చేసుకుంటున్నారు అని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమం లో హర్ష, రాంచరణ్, మణి,బంతి,మానస,స్వప్న, శిరీష, మేఘన తదితరులు పాల్గొన్నారు.

# నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**-పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**

**-ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్**

కామారెడ్డి ,ఆగస్టు 27, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి నియోజకవర్గంలోని మాచారెడ్డి మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో నూతనంగా మంజూరైన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ప్రభుత్వ అధికారులతో కలిసి అర్హులైన పేద కుటుంబాలకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం" అని అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో దాదాపు 15 సంవత్సరాలుగా అనేక అర్హులైన పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు అందక తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయని ఆయన అన్నారు. రేషన్ కార్డు లేకపోవడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, నిత్యావసర సరుకుల సబ్సిడీతో పాటు ఇతర సంక్షేమ ప్రయోజనాలను పొందడంలో పేద కుటుంబాలు ఇబ్బందులు పడ్డాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు అందించాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం నూతన స్మార్ట్ రేషన్ కార్డుల జారీ ప్రక్రియను చేపట్టిందని షబ్బీర్ అలీ తెలిపారు. అర్హత ఉన్న ఏ కుటుంబం కూడా ప్రభుత్వ సంక్షేమానికి దూరం కాకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నూతన రేషన్ కార్డు ద్వారా కుటుంబాలకు ప్రభుత్వ ప్రజా పంపిణీ వ్యవస్థ కింద సబ్సిడీపై బియ్యం వంటి నిత్యావసర సరుకులు పొందే అవకాశం కలుగుతుందని, అంతేకాకుండా రేషన్ కార్డు అనేక సంక్షేమ పథకాలకు అర్హతను నిర్ధారించే ముఖ్యమైన పత్రంగా ఉపయోగపడుతుందని తెలిపారు. పేద కుటుంబాలకు ఆహార భద్రత కల్పించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలను అర్హులకు చేరవేయడంలో రేషన్ కార్డులు కీలకంగా ఉంటాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తూనే, మరోవైపు రాష్ట్రంలో మౌలిక వసతులు, విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తోందని షబ్బీర్ అలీ పేర్కొన్నారు. మహాలక్ష్మి, ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి ద్వారా ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రైతు రుణమాఫీ, కళ్యాణమస్తు--షాదీ ముబారక్ వంటి సంక్షేమ కార్యక్రమాలతో అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంత ఇల్లు లేని పేద కుటుంబాలకు గృహ సదుపాయం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, మహిళలు, రైతులు, యువత, విద్యార్థులు, కార్మికులు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. కామారెడ్డి నియోజకవర్గంలో కూడా రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం, వ్యవసాయం, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని షబ్బీర్ అలీ తెలిపారు. ప్రభుత్వ పథకాలు కాగితాలకే పరిమితం కాకుండా చివరి అర్హుడి వరకు చేరాలి. పేద కుటుంబం ముఖంలో చిరునవ్వు తీసుకురావడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సంక్షేమం, అభివృద్ధిని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తున్నాం అని షబ్బీర్ అలీ అన్నారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రభుత్వ అధికారులు, మాచారెడ్డి మాజీ ఎంపీపీ సురేష్ నర్సింగరావు, కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, మాచారెడ్డి సర్పంచ్ సంతోష్, రాజ సెల్ జిల్లా అధ్యక్షులు బాలరాజు, ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షులు రెడ్డి నాయక్, భిక్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, తిప్పపూర్ సొసైటీ చైర్మన్ భీంరెడ్డి, కామారెడ్డి సొసైటీ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మ రెడ్డి, చుక్కపూర్ లక్ష్మి నర్సింహా ఆలయ చైర్మన్ కమలాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్, కౌన్సిలర్ మోతిలాల్, డీసీసీ ఉపాధ్యక్షులు గంప ప్రసాద్, కామారెడ్డి పట్టణ అధ్యక్షులు సందీప్, మాజీ సొసైటీ చైర్మన్లు పూల్ చంద్, స్వామి గౌడ్, రాజమౌళి, సత్యనారాయణ, బాలరాజు గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజిరెడ్డి, నాయకులు కార్యకర్తలు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలి

**-అక్రమ ధాబాలు, ఆక్రమణలను తొలగించాలి**

**-రహదారి ప్రమాదాల నివారణకు సమన్వయంతో పనిచేయాలి**

**-కామారెడ్డి జిల్లా మదన కలెక్టర్ విక్టర్**

కామారెడ్డి, ఆగస్టు 27, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డిజిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలను పటిష్టంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీలో జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ విక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో జిల్లా అటవీ అధికారి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రధాన రహదారులపై ప్రమాదాలకు కారణమయ్యే ప్రాంతాలను గుర్తించి, అవసరమైన రహదారి భద్రతా చర్యలను వెంటనే చేపట్టాలని సూచించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అటవీ ప్రాంతాల గుండా వాహనాలు ప్రయాణించే సమయంలో వన్యప్రాణులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అటవీ అధికారి సూచించారు. అటవీ ప్రాంతాల్లో వాహనదారులు వేగ నియంత్రణ పాటించాలని, వన్యప్రాణుల సంరక్షణకు సహకరించాలని కోరారు. జాతీయ రహదారుల వెంబడి అనధికారికంగా నిర్వహిస్తున్న అక్రమ ధాబాలు, రహదారి భద్రతకు అవరోధంగా ఉన్న అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలను గుర్తించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సమావేశంలో చర్చించారు. రహదారులపై వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో రహదారి ప్రమాదాలను తగ్గించేందుకు రహదారుల పరిస్థితి, ప్రమాదకర మలుపులు, అవసరమైన సూచిక బోర్డులు, వేగ నియంత్రణ చర్యలు తదితర అంశాలపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రహదారి భద్రతతో పాటు పర్యావరణం, వన్యప్రాణుల సంరక్షణకు సమాన ప్రాధాన్యతనిస్తూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ విక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నర్సింహారెడ్డి, అటవీ శాఖ అధికారి నీరజ్, ఆర్అండ్‌బీ ఈఈ అజ్మీరా రామ, ఎక్సైజ్ శాఖ అధికారి ముకుంద రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి ప్రసన్న, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ రవితేజతో పాటు సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ హియరింగ్ కేంద్రాలను తనిఖీ

**-జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ప్రతిమా సింగ్**

కామారెడ్డి ,ఆగస్టు 27, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాలోనోటీసులు అందుకున్న ఓటర్లు నిర్ణీత గడువులోగా ధృవపత్రాలు అధికారులకు సమ ర్పించాలి అని కామారెడ్డి జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ ఫాతిమా సింగ్ సూచించారు. హియరింగ్ తేదీలపై గ్రామాల్లో దండోరా ద్వారా విస్తృత ప్రచారం చేయాలి ఎల్లారెడ్డి మున్సిపాలిటీ 10వ వార్డు, గాంధారి మండలం చాద్మల్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) హియరింగ్ కేంద్రాలను జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ప్రతిమా సింగ్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హియరింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అందుతున్న సేవలు, నోటీసులు అందుకున్న వారి వివరాలు, ధృవపత్రాల సమర్పణ ప్రక్రియ, హియరింగ్ నిర్వహణకు చేస్తున్న ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్ణీత గడువులోగా సంబంధిత ధృవపత్రాలను హియరింగ్ కేంద్రంలో తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు. ఓటర్లు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ అభ్యంతరాలు, ఆధారాలను సమర్పించేలా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. హియరింగ్ తేదీలపై ఓటర్లకు ముందస్తుగా సమాచారం అందేలా అన్ని మండలాల తహసీల్దార్లు సంబంధిత గ్రామాల్లో దండోరా వేయించి విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. హియరింగ్ ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీలో ఎల్లారెడ్డి ఆర్డీవో రొడ్డ ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్, గాంధారి తహసీల్దార్, సంబంధిత సూపర్‌వైజర్లు, బూత్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రక్షాబంధన్ వేడుకకు సిద్ధమైన దోమకొండ మార్కండేయ మందిరం

కామారెడ్డి, ఆగస్టు 27 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో గల శ్రీ పద్మశాలి మార్కండేయ మందిరం శుక్రవారం జరిగేరక్షాబంధన్ వేడుకలకు రంగురంగుల విద్యుత్ దీపాలు పువ్వుల మాలలతో సిద్ధమైంది. శుక్రవారం ఉదయం భక్తులు ఉదయం ఏడు గంటలకు భక్తి భజనలతో మందిరం నుండి ఊరేగింపుగా కుడిచెరువు పోయి ఇత్తడి బిందెలతో నీటిని తీసుకువచ్చి శివలింగానికి కుంబాభిషేకం నిర్వహిస్తారు. అనంతరం గణపతి పూజ అఖండ దీపారాధన నిర్వహిస్తాడు యజ్ఞము ధ్వజారోహణ పూర్ణాహుతి ఉమామహేశ్వర కళ్యాణం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేస్తారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై శివపార్వతుల విగ్రహ ఉత్సవ విగ్రహాలను ఉంచి గ్రామంలో ప్రధాన వీధుల గుండా ఊరేగిస్తారు. ఈ ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ ప్రతినిధులు అధ్యక్షులు మేక నాగరాజు కార్యదర్శి బొమ్మెర గంగాధర్లు కోరారు.

## మహిళా సమాఖ్య భవనానికి భూమిపూజ

**-మహిళల సంఘటిత అభివృద్ధికి భవనం దోహదం**



నంగునూరు, ఆగస్టు 27(తెలంగాణ పత్రిక):

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలోని గట్లమల్యాల లో మహిళల సంఘటిత అభివృద్ధికి దోహదపడే మహిళా సమైక్య భవన నిర్మాణానికి గురువారం భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు చొరవతో చేపట్టిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇంగే నరేశ్ మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. మహిళా సంఘాలు, స్వయం సహాయక బృందాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తిప్పని శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ మంగళారపు తిరుపతి, వార్డు సభ్యులు ఎర్ర బాబు, నోముల రవీందర్, పంచాయతీరాజ్ ఏఈ సతీశ్, ఏపీఓ రాజబాబు, టీఏ శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి అనిల్, వీఓ అధ్యక్షురాలు, వీఓఏలు, మహిళలు పాల్గొన్నారు.

## మనస్థాపంతో యువకుని ఆత్మహత్య

ముధోల్: 27ఆగస్టు (తెలంగాణపత్రిక)



మండల కేంద్రమైన ముధోల్ లో కొలిగల్లి కీ చెందిన నిమ్మొల్ల గణేష్ (22)అనే యువకుడు మనస్థాపంతో గురువారం ఆత్మహత్య చేసుకున్నట్లు ముధోల్ ఎస్ఐ బిట్ల పెర్సిస్ తెలిపారు. ఆమె తెలిపిన ప్రకారం. మృతుడు గణేష్ గురువారం తెల్లవారుజామున ఇంటి నుండి బయటకు వెళ్లి ప్రక్కన ఉన్న ప్రయివేటు పాఠశాల దగ్గర ఉన్న చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పేర్కొన్నారు. మృతుడు గత రెండు రోజుల క్రితం తన కుటుంబ సభ్యులతో కలిసి తీర్థయాత్రలకు వెళ్లి వచ్చాడు. గత కొన్ని రోజులుగా మృతుడు మానసిక ఆందోళనతో బాధపడుతుండటంతో పాటు, జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్పారు. మృతుడు మండల కేంద్రమైన తానూర్ లో పెయింట్ షాప్ లో పని చేసేవారు. తల్లి దండ్రుల కు ఏకైక కూమారుడు అయిన గణేష్ మృతి చెందటంతో కుటుంబ సభ్యులు, బంధువులు, దుఃఖ సాగరంలో మునిగిపోయారు . మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై వివరించారు.

## తుంకిమెట్ల ప్రాథమిక పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్

**-=ూా ఆధ్వర్యంలో రక్షాబంధన్**




బొంరాస్ పేట్ (తెలంగాణ పత్రిక):

తుంకిమెట్ల ప్రాథమిక పాఠశాలలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల మధ్య సోదరభావం, ప్రేమానురాగాలను పెంపొందించేలా రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు విద్యార్థులకు రాఖీలు కట్టి, పండుగ విశిష్టతను వివరించారు. రక్షాబంధన్ పండుగ అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఉన్న ఆత్మీయత, ప్రేమ, పరస్పర విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ఒకరికొకరు అండగా నిలవడం, కష్టసుఖాల్లో తోడుగా ఉండటం, సమాజంలో సోదరభావాన్ని పెంపొందించుకోవడం ఈ పండుగ ప్రధాన ఉద్దేశమని వివరించారు. విద్యార్థులు ఆనందోత్సాహాలతో కార్యక్రమంలో పాల్గొని రాఖీలు కట్టించుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు రక్షాబంధన్ సంప్రదాయాన్ని పరిచయం చేయడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని తెలియజేశారు. పాఠశాల ఆవరణలో ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో ఐక్యత, సోదరభావం పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



## ఐటీఐ విద్యార్థులపై చిన్నచూపు ఎందుకు

**-బీఆర్ఎస్ నాయకుల వైఖరిపై ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి మండిపాటు**

**నంగునూరు, ఆగస్టు 27(తెలంగాణ పత్రిక):**



ఐటీఐ విద్యార్థుల పట్ల బీఆర్ఎస్ నాయకులు చిన్నచూపు ప్రదర్శించడం సరికాదని సిద్దిపేట జిల్లా నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి అన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఐటీఐ, పాలిటెక్నిక్ విద్యార్థులు కలిసి చదువుకుంటే తప్పేంటని ప్రశ్నించారు. ఒకే ప్రాంగణంలో, ఒకే లక్ష్యంతో సాంకేతిక విద్యను అభ్యసించే విద్యార్థుల మధ్య విభజన సృష్టించడం తగదన్నారు. ఐటీఐ విద్యార్థుల నైపుణ్యాన్ని తక్కువ చేసి చూడకుండా, వారికి మెరుగైన ఉపాధి, శిక్షణ, ఉద్యోగావకాశాలు కల్పించేందుకు కృషి చేయాలని సూచించారు. ఐటీఐ అంటే తక్కువ కాదు.. పాలిటెక్నిక్ అంటే ఎక్కువ కాదు.. రెండు విద్యా విధానాల లక్ష్యం విద్యార్థులకు నైపుణ్యాన్ని అందించి భవిష్యత్తులో మంచి అవకాశాలు కల్పించడమేనన్నారు. విద్యార్థుల మధ్య గోడలు కట్టడం కాకుండా వారిని కలిపి సాంకేతిక విద్యను బలోపేతం చేయాలని కోరారు. విమర్శలు ఉంటే విధానాలపై చేయాలని, విద్యార్థుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని దేవులపల్లి యాదగిరి పేర్కొన్నారు.

## కామారెడ్డి రచయితకు సన్మానం




**కామారెడ్డి ,ఆగస్టు 27,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల కు చెందిన రాజనీతి శాస్త్రం అధ్యాపకుడు ఉమాశేషారావు వైద్యకు నిన్న హైద్రాబాద్ రవీంద్రభారతిలో 26/8/26 బుధవారం జరిగిన ఆధాబ్ హైద్రాబాద్ 15 వార్షికోత్సవం నిర్వహించారు దీనిలో భాగంగా ఎడిటోరియ ల్ పేజీకి వ్యాసాలు ,కవితలు రాసిన రచయితలను సన్మానించారు.దీనిలో భాగంగా డైరెక్టర్ అండ్ ఎడిటర్ వీర మల్లు ,ఇతర ప్రతిని ధులు ఉమాశేషారావు ను స న్మానిం చి జ్ఞాపిక నుబహు క రించా రు.

## కేశవపట్నంలో ఓటరు జాబితాపై గ్రామసభ



**తెలంగాణ పత్రిక,శంకరపట్నం ఆగష్టు 27:**

కేశవపట్నం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎస్ఐఆర్ జాబితా పరిశీలనలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. బీఎల్వోలు రూపొందించిన ఓటరు జాబితాను ప్రజల సమక్షంలో చదివి వినిపించారు. జాబితాలో పేర్లు, ఇంటిపేర్లు తప్పుగా ఉంటే ఫారం-8 ద్వారా సవరణ చేసుకోవాలని, కొత్తగా ఓటు నమోదు చేసుకునేవారు ఫారం-6 దరఖాస్తు చేసుకోవాలని సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్ సూచించారు. మృతి చెందిన వారి పేర్లు ఉంటే తొలగింపునకు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరసయ్య, ఆర్ఐ రాములు సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## మొలంగూర్‌లో డ్రైడే.. ఉచిత వైద్య శిబిరం

**తెలంగాణ పత్రిక, శంకరపట్నం ఆగష్టు 27:**



శంకరపట్నం మండలం మొలంగూర్ ఎస్సీ కాలనీలో వైద్య, పంచాయతీ శాఖల ఆధ్వర్యంలో డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రభుదాస్, డాక్టర్ శ్రవణ్‌కుమార్, సర్పంచ్ పూదరి రాజు పాల్గొని పరిసరాలను పరిశీలించారు. వర్షాకాలంలో ఇళ్ల చుట్టూ నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దోమల ద్వారా వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం ఉచిత వైద్య శిబిరం నిర్వహించి రక్త నమూనాలు సేకరించారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడురాఖీపండుగ,అను రాగలకు ప్రతీక!

**-లెక్చరర్ఉమాశేషా రావు వైద్య**

**కామారెడ్డి, ఆగస్టు 27,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

అనురాగానికి ఆత్మీయత కు సోదర సోదరి ప్రేమకు తార్కా ణం.ప్రతి సంత్సరం శ్రావణమా సంలోపౌర్ణమిరోజువస్తుంది. దీనినే జంధ్యాల పౌర్ణమి,రాఖీ పౌర్ణమి అని పిలుస్తారు.రక్ష అంటే కాపాడడం బంధన్ అంటే కట్టడం,చెల్లెలు లేదా అక్క తమ్ముడికి ,అన్నకు రాఖీ కట్టి సుఖసంతోషాలతో ఉండా లని కోరుకుంటారు. తల్లిగారి ఇంటి పై ప్రేమ ను వ్యక్తం చేయ డం,హక్కుగా అనుబంధాన్ని పొందాలనే తృష్ణ ఉంటుంది. రాఖీ అంటే సాధారణ దారం కాదు.అక్కచెల్లెళ్ల నిస్వార్థ ప్రేమకు తార్కాణం.రాఖీ పం డుగకు పౌరాణిక ,చారిత్రక నేపథ్యం ఉంది. శ్రీ కృష్ణుడి వెలికి గాయం అయ్యి రక్తం కారుతుంటే ద్రౌపతి తన చీర కొంగును చింపి వేలుకు కట్టిం ది.ప్రతిగా ద్రౌపతికి వస్త్రపహ రణ జరిగినప్పుడు అక్షయ వస్త్రాలు ఇచ్చి ఆమె మానాన్ని కాపడినారు, ఇంద్రుడి కి ఇంద్రా ణి రాఖీ కట్టి విజయాన్ని చేకూ ర్చడం,యముడికి యమున దేవి రక్షాబంధనం చేయడం వంటి కథలు ఉన్నాయి. చారిత్ర క దృష్టి తో చూస్తే రాణి కర్ణావ తి మొఘల్ చక్రవర్తి హుమా యన్ కు రాఖీ పంపి సహాయం కోరింది.యుద్ధం లో ఓడిన పు రుశోత్తమని భార్య



అలగ్జెండర్ కు రాఖీ కట్టిన ప్రేమతో రాజ్యా న్ని పురుషోత్తమునికి తిరిగి ఇచ్చారు.సామాజిక చైతన్యం సమైక్యతసంకేతంగామారింది. సరిహద్దుల్లో దేశాన్ని కాపాడు తూన్న సమాజ రక్షణ లో అహ రహం శ్రమించే పోలీసులకు రాఖీ.కట్టి వారి సేవలను గుర్తు చేసుకోవడం ఈ పండుగ ఇస్తు న్న గొప్ప సందేశం.సామాజిక చైతన్యం సమైక్యత సంకేతం గామారింది సరిహద్దుల్లో దేశా న్ని కాపాడుతూ న్న సమాజ రక్షణ లో అహరహం శ్రమించే పోలీసులకు రాఖీ కట్టి వారి సేవలను గుర్తుచేసుకోవడం ఈ పండుగ ఇస్తున్న గొప్పసందేశం యజ్ఞోపవీతం పరమంపవిత్రం ప్రజాపతేర్యత్పహజంపురస్తాత్, ఆయుష్య మగ్రియం ప్రతి ముంచ శుభ్రం యజ్ఞో



పవితం బల మస్తు తేజః,యజ్ఞోపవి తం అంటే ఒక దారం కాదు ఒక జంధ్యం లో మూడు పోగు లు, తొమ్మిధారలు ఉంటాయి. పెళ్లి అయిన వారుతొమ్మిపోగు లు,బ్రహ్మచారులు 3 పోగుల దారాన్ని కడుతారు.జంధ్యం కుఉండేమూడుముళ్ళు.బ్రహ్మ,విష్ణు,మహేశ్వరుడికిసాంకేతం గాచెపుతారు. అవేగాయత్రి, సావిత్రి, సర్వస్వతుల శక్తి సంగమం.ఈ రోజు జంధ్యం ధరించి గాయత్రీ. మాతను ఆవాహన చేసుకోవడం వల్ల ముఖం కాం తి తో వెలుగుతుంది. యజ్ఞో పవితం విసర్జన కు కూడా మంత్రం ఉంటుంది.విసర్జించిన జంధ్యాన్ని చెట్టు పై కానీ,పారే నీళ్లలో వెయ్యాలి.యధా శక్తి గాయంత్రిమంత్రం11,51,108,10008 కింది సంఖ్యప్రకారం చదువాలి.

# కాఫెడ్ స్వచ్చంధ సంస్థ అధ్వర్యంలో బాలికల హక్కుల పరిరక్షణ, అవగాహన మరియు స్వీయ రక్షణ శిక్షణ కార్యక్రమం







**వెంకటాపురం. (నూగురు) ఆగస్టు 27. తెలంగాణ పత్రిక**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం లోని కస్తూర్బా బాలికల హాస్టల్ లో బాలికల హక్కుల పరిరక్షణ, అవగాహన మరియు స్వీయ రక్షణ శిక్షణ కార్యక్రమం కాఫెడ్ స్వచ్చంధ సంస్థ అధ్వర్యంలో నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టీచర్ పి సూర్యనారాయణ కస్తూర్బా పిటి కె శైలజ పాల్గొన్నారు. సూర్యనారాయణ మాట్లాడుతూ బాలికల హక్కులను పరిరక్షించడం, వారికి తమ హక్కులపై అవగాహన కల్పించడం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం మరియు స్వీయ రక్షణ నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ఎంతో అవసరం. ఈ కార్యక్రమం ద్వారా బాలికలకు బాలల హక్కులు, విద్యా హక్కు, రక్షణ హక్కు, సమానత్వం, బాల్య వివాహాల నివారణ, సురక్షితమైన వాతావరణం మరియు తమకు ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనే విధానాలపై అవగాహన కల్పిస్తారు. అదేవిధంగా, బాలికలు ప్రమాదకర పరిస్థితుల్లో తమను తాము సురక్షితంగా కాపాడుకునే విధంగా ప్రాథమిక స్వీయ రక్షణ శిక్షణ అందించబడుతుంది. అవసరమైనప్పుడు నమ్మకమైన పెద్దలను, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను లేదా సంబంధిత సహాయ వ్యవస్థలను సంప్రదించాల్సిన ప్రాముఖ్యతను కూడా తెలియజేస్తారు. “కేర్ అండ్ షేర్” భావన ద్వారా బాలికలు ఒకరినొకరు గౌరవించడం, సహాయం చేసుకోవడం, సమస్యలను పంచుకోవడం మరియు పరస్పరం ప్రోత్సహించుకోవడం నేర్చుకుంటారు. బాలికల భద్రత, గౌరవం, హక్కులు మరియు భవిష్యత్తు కోసం సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలి. ప్రతి బాలిక భయంలేకుండా, ఆత్మవిశ్వాసంతో మరియు సురక్షితమైన వాతావరణంలో ఎదగడానికి ఇటువంటి అవగాహన మరియు శిక్షణ కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయి అని తెలియ చేశారు. అదేవిధంగా పిటి కే శైలజ యోగ శిక్షణ ఇవ్వటం జరిగింది. యోగ చేయటం వలన శరీరం ఆరోగ్యంగా చురుకుగా ఉంటుంది. ఏకాగ్రత జ్ఞాపక శక్తి మెరుగుపడటానికి సహాయ పడుతుంది. ఆత్మ విశ్వాసం ప్రశాంతత పెరుగుతాయి అని తెలియ చేశారు. కరాటే బ్లాక్ బెల్ట్ 5 డాన్ జి హనుమంత్ బాలికలకు సెల్ఫ్ డిఫెన్స్ పైన కరాటే నేర్పించటం జరిగింది. కరాటే వల్ల శారీరక దృఢత్వం పెరుగుతుంది ఆత్మ విశ్వాసం పెరుగుతుంది. సరైన సమయం లో స్వీయ రక్షణ గురించి అవగాహన కలుగుతుంది. ఈ కార్యక్రమానికి వెంకటాపురం మండల కోఆర్డినేటర్ జి హనుమంత్ యానిమేటర్స్ ఉషా ఇందిరా పద్మ ప్రశాంత్ నరేశ్ కస్తూర్బా స్కూల్ స్టాఫ్ పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**-అంతంపల్లి సింగిల్ విండో పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో**

**-ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్**

**కామారెడ్డి ,ఆగస్టు 27, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి నియోజకవర్గంలోని అంతంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా చిట్టెడి సుధాకర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయగా, నూతన పాలకవర్గ సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు.

**అనంతరం షబ్బీర్ అలీగారు మాట్లాడుతూ**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతు ఆర్థికంగా బలపడితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన పంట రుణాలు, విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ సేవలు సకాలంలో అందించడంలో సింగిల్ విండోలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. వ్యవసాయ సహకార సంఘలు కేవలం రుణాలు అందించే సంస్థలుగా కాకుండా రైతుల సమగ్ర అభివృద్ధికి తోడ్పడే కేంద్రాలుగా పనిచేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల





ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రైతు భరోసా, పంట రుణమాఫీ, ఉచిత విద్యుత్, రైతు బీమా, సాగునీటి వనరుల అభివృద్ధి వంటి కార్యక్రమాలను అమలు చేస్తోందని షబ్బీర్ అలీ తెలిపారు. రైతులకు మెరుగైన మార్కెట్ సదుపాయాలు, మౌలిక వసతులు కల్పించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని వేగవంతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అంతంపల్లిసొసైటీ నూతన చైర్మన్ చిట్టెడి సుధాకర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించిన షబ్బీర్ అలీ, రైతులు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి రైతుకు సమానంగా సేవలందిస్తూ సొసైటీను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు నూతన పాలకవర్గం సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. అంతంపల్లి, లక్ష్మీదేవునిపల్లి తదితర గ్రామాల రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తనవంతు సహకారం అందిస్తానని షబ్బీర్ అలీ హామీ ఇచ్చారు. కామారెడ్డి నియోజకవర్గంలో గ్రామీణ మౌలిక వసతులు, రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం, వ్యవసాయం తదితర రంగాలకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. ప్రజా సంక్షేమంతో పాటు గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేస్తూ అభివృద్ధి ఫలాలు ప్రతి గ్రామానికి చేరేలా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, అంతంపల్లి సర్పంచ్ మంజుల సంజీవరెడ్డి, లింగారెడ్డి, బిక్కనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, తిప్పాపూర్ సొసైటీ చైర్మన్ భీంరెడ్డి, కామారెడ్డి సొసైటీ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, చుక్కాపూర్ లక్ష్మీనర్సింహ ఆలయ చైర్మన్ కమలాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్, సుదర్శన్, కౌన్సిలర్ మోతిలాల్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు భూమని బాలరాజ్, తాటిపాముల లింబాద్రి, డీసీసీ ఉపాధ్యక్షులు గంప ప్రసాద్, ప్రవీణ్ రెడ్డి, శ్రీకాంత్, యాదవ రెడ్డి, కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్ తదితర నాయకులు, కార్యకర్తలు, మహిళలు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు. అనంతరం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం కూడా నిర్వహించి, అర్హులైన లబ్ధిదారులకు కార్డులను అందజేశారు.

# ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సర్ డ్రాఫ్ట్ ఓటర్ జాబితా హార్డ్ కాపీలను అందజేత

-కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్

కామారెడ్డి, ఆగస్టు 27, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాఎల్లారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సర్ 2వ దశ ప్రక్రియలో భాగంగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితా హార్డ్ కాపీలను ఎల్లారెడ్డి నియోజకవర్గ సర్ కోఆర్డినేటర్, ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా కి కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు



ఏలే మల్లికార్జున్ అందజేశారు. ఈ సందర్భంగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడాలని సూచించారు. సర్ ప్రక్రియలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ఓటర్లకు అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటర్ జాబితాలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ పార్టీకి రాజీనామా బీఆర్ఎస్‌లో చేరిక

కామారెడ్డి , ఆగస్టు 27, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ ప్రవీణ్‌కుమార్‌తో పాటు 30 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. కామారెడ్డిలోని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ నివాసంలో వారికి పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను గాలికి వదిలేసి తుగ్లక్ పాలన కొనసాగిస్తోందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పలువురు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. ప్రజాపాలనపై ప్రజల్లో నెలకొన్న



వ్యతిరేకతకు కాంగ్రెస్ కార్యకర్తల రాజీనామాలు, బీఆర్ఎస్‌లో చేరికలే నిదర్శనమని పేర్కొన్నారు. కేవలం అధికారం కోసం అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు వాటి అమలును విస్మరించిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల మాజీ ప్రధాన కార్యదర్శి గూడెం బాలరాజుతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనగామలో కొత్త రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ

కామారెడ్డి ,ఆగస్టు 27, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలంలోని జనగామ గ్రామంలో అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న కొత్త రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ చేశారు. గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను గ్రామ సర్పంచ్ మట్ట శ్రీనివాస్, జీపీఓ రవి, గ్రామ కార్యదర్శి రవి, బీబీపేట మాజీ వైస్ ఎంపీపీ కపిర రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారులకు ప్రభుత్వ అందించే బియ్యం తదితర ప్రయోజనాలు సులభంగా అందనున్నాయని పేర్కొన్నారు. అర్హులైన కుటుంబాలను గుర్తించి వారికి సంక్షేమ పథకాల



ప్రయోజనాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు అందుకోవడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, కార్యక్రమ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ స్వామి, వార్డ్ మెంబర్ నరసింహ చారి, మహిళా సంఘం సిఏలు దేవేంద్ర, వనిత, గ్రామస్తులు కిషన్ రావు, రాజం, శంకర్ తదితరులు పాల్గొన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పాల్వంచ మండలంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కి ఘన స్వాగతం

కామారెడ్డి ,ఆగస్టు 27, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాపాల్వంచ మండలానికి గురువారం విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు అలీ షబ్బీర్ కి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లె రమేష్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మండల సర్పంచ్‌లు ఘనంగా స్వాగతం పలికారు. సందర్భంగా పాల్వంచ మండలానికి రూ. 28 కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు చేయించినందుకు గాను మండలంలోని 11 గ్రామాల సర్పంచ్‌లు షబ్బీర్ అలీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయనను ఆప్యాయంగా సత్కరించి, జ్ఞాపికను బహుకరించడం జరిగింది. అదేవిధంగా, రైతుల సౌకర్యార్థం పాల్వంచ మండలంలో నూతనంగా (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం) ఏర్పాటు చేయాలని కోరుతూ షబ్బీర్ అలీ కి ప్రత్యేకంగా వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఆయన, రైతుల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. అభివృద్ధికి పెద్దపీట వేస్తూ, నిరంతరం ప్రజల సంక్షేమం కోసం శ్రమిస్తున్న అగ్రనేతల రాకతో మండలంలో పండుగ వాతావరణం నెలకొంది.

# వరికి బదులు ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మొగ్గు చూపాలి

తెలంగాణ పత్రిక ఆగస్టు 27 యాదాద్రి భువనగిరి:

పంట మార్పిడి విధానంలో భాగంగా వరి సాగును తగ్గించి ప్రత్యామ్నాయ పంటలైన కూరగాయలు, పూలు, ఆయిల్ పామ్ మరియు ఇతర ఉద్యాన పంటలవైపు రైతులు మొగ్గు చూపాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. గురువారం బొమ్మలరామారం మండలం మేడిపల్లి గ్రామంలో చేపడుతున్న పాలీహౌస్, కూరగాయల సాగును జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పరిశీలించారు. పాలీహౌస్‌లో సాగు చేస్తున్న జెర్బెరా పూలను కలెక్టర్ పరిశీలించి, రైతుతో సాగు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్ని ఎకరాల్లో పాలీహౌస్ ఏర్పాటు చేశారు, ఎన్ని సంవత్సరాలుగా జెర్బెరా పూల సాగు చేస్తున్నారు, వార్షికంగా సాగుకు ఎంత ఖర్చు అవుతుంది, ఎంత ఆదాయం వస్తుంది అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. పూలను ఎక్కడ విక్రయిస్తున్నారు, మార్కెటింగ్ విధానం ఎలా ఉంది, జెర్బెరా సాగును ఎంచుకోవడానికి గల కారణాలు ఏమిటి, సాగుకు ఎంత నీరు అవసరమవుతుంది తదితర వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. పాలీహౌస్ ద్వారా పూల సాగు చేపట్టడం వల్ల కలిగే ప్రయోజనాలు, పంట దిగుబడి, మార్కెటింగ్ అవకాశాలను పరిశీలించారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి అధిక దిగుబడి, మెరుగైన ఆదాయం పొందేలా ప్రోత్సహించాలని సంబంధిత అధికారులను సూచించారు. అదేవిధంగా అదే గ్రామంలో మరో రైతు సాగు చేస్తున్న టమాటా, మిర్చి పంటలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఎన్ని సంవత్సరాలుగా ఈ పంటలను సాగు చేస్తున్నారు, ఎకరాకు ఎంత దిగుబడి వస్తుంది, పంట సాగుకు అయ్యే ఖర్చు, లభిస్తున్న ఆదాయం తదితర వివరాలను రైతును అడిగి తెలుసుకున్నారు. పండించిన టమాటా, మిర్చిని స్థానిక మార్కెట్‌లో విక్రయిస్తున్నారా లేదా ఇతర ప్రాంతాలకు తరలించి విక్రయిస్తున్నారా అనే విషయాలను కూడా తెలుసుకున్నారు. తక్కువ నీటితో డ్రిప్ ద్వారా సాగు



చేసి నీటిని ఆదా చేసుకోనీ ఆర్థికంగా లబ్ధి పొందాలని జిల్లా కలెక్టర్ రైతులకు సూచించారు. రైతులకు అధిక ఆదాయం అందించే ప్రత్యామ్నాయ, ఉద్యాన పంటల సాగుపై అవగాహన కల్పించాలని, పంటలకు సరైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి హేమలత, సర్పంచ్ సంబంధింత అధికారులు పాల్గొన్నారు.

# ఏఐసీసీఅధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ని కలిసిన జుక్కల్ ఎమ్మెల్యే



కామారెడ్డి ,ఆగస్టు 27, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాజుక్కల్ నియోజకవర్గం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు గురువారం కలబురగి (గుల్బర్గా)లో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ ఖర్గేని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఆత్మీయంగా కలిసి అభివాదం చేశారు. ఈ భేటీలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం, తెలంగాణ రాజకీయ పరిస్థితులు, జుక్కల్ నియోజకవర్గ అభివృద్ధి తదితర అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. ఎన్నారైభుజం భాస్కర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. జాతీయ కాంగ్రెస్ అగ్రనేత, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కలవడం పట్ల కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

# ఏడుపాయల లో ఘనంగా పల్లకి సేవ



పాపన్నపేట, ఆగస్టు 27:(తెలంగాణ పత్రిక)

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని మాత కు పౌర్ణమిని పురస్కరించుకొని గురువారం ఘనంగా పల్లకి సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి మూలవిరాట్ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు భక్తి శ్రద్ధలతో అమ్మవారి నామస్మరణ ల మధ్య బాజా భజంత్రీలతో ఊరేగింపుగా ఆలయ మంటపం నుండి రాజగోపురం శివాలయం ముందు నుండీ ఆలయం వరకు ఊరేగించి ఆలయం వరకు తీసుకెళ్ళారు. ఈ కార్యక్రమం లో ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస శర్మ, యాదగిరి, రవి, మహేష్, వరుణాచారి, బత్తిని రాజు, నర్సింలు, నరేష్ తోపాటు భక్తులు పాల్గొన్నారు

# పిచ్చికుక్క దాడులు.. పలువురికి గాయాలు

ఆగస్టు 27:(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన నాయబాది కాలనీలో గురువారం పిచ్చికుక్క స్వైర విహారం చేశాయి. నయాబాది కాలానికి చెందిన ముగ్గురికి



గాయాలయ్యాయి. దీంతో ఫైముల్లాసకు తీవ్ర గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు సమీపంలోని ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. కుక్కల బెడదను అరికట్టేందుకు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. వీధుల్లో పిచ్చికుక్కలు సంచరిస్తుం డటంతో చిన్నారులు, వృద్ధులు బయటకు రావాలంటే భయపడు తున్నారని తెలిపారు. అధికారులు స్పందించే తగు చర్యలు తీసుకోవాలని పలువురు పేర్కొంటున్నారు.




# హిమాలయాల్లో ఏం జరిగింది..? నేపాల్‌లో వరదలకు కారణమేంటి..

హిమాలయాల్లో వేగంగా కరుగుతున్న గ్లేషియర్లు, పెరుగుతున్న హిమ సరస్సులు, కొండచరియలు, ఆకస్మిక వరదల ముప్పు ఆందోళన కలిగిస్తోంది. నేపాల్-టిబెట్ సరిహద్దులో తాజా వరదల నేపథ్యంలో గ్లేషియల్ లేక్ ఔట్‌బర్స్ట్ ఫ్లడ్ అంటే ఏమిటి? హిమాలయాల్లో వరదలు వస్తే భారత్‌లో ఏ రాష్ట్రాలకు ముప్పు ఉంటుంది? వరదల ప్రభావం ఎలా దిగువ ప్రాంతాలకు విస్తరిస్తుంది? ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, పర్యవేక్షణతో నష్టాన్ని ఎలా తగ్గించవచ్చో ఈ కథనంలో తెలుసుకోండి. హిమాలయాలు అంటే మంచు కొండలు. గ్లేషియర్లు. ప్రపంచంలోని కోట్లాది మందికి జీవనాధారం అందించే నదుల పుట్టినిల్లు. కానీ ఇప్పుడు ఇదే హిమాలయ ప్రాంతం వాతావరణ మార్పులతో ప్రమాదాలకు కేంద్రంగా మారుతోంది. మంచు వేగంగా కరుగుతోంది. గ్లేషియర్లు వెనక్కి తగ్గుతున్నాయి. కొత్తగా ఏర్పడుతున్న హిమ సరస్సులు ఉబ్బిపోతున్నాయి. కొండచరియలు, మంచు చరియలు విరిగిపడి..ఆకస్మిక వరదలు ముంచెత్తుతున్నాయి. తాజాగా నేపాల్-టిబెట్ సరిహద్దుల్లో సంభవించిన ఘోర వరదలు ఈ ప్రమాద తీవ్రతను మరోసారి ప్రపంచం ముందు ఉంచాయి.

**నేపాల్‌లో తాజా విలయం**

ఆగస్టు 26, 2026న నేపాల్-టిబెట్ సరిహద్దు ప్రాంతంలో భారీ వరదలు, మట్టి ప్రవాహాలు విధ్వంసం సృష్టించాయి. గ్లేషియర్‌లోని మంచు, రాళ్లు ఒక్కసారిగా కూలిపోయి భారీ నీటి ప్రవాహం ఏర్పడిందని ప్రాథమిక అంచనాలు చెబుతున్నాయి. భోటే కోసి నది లోయలోకి దూసుకొచ్చిన వరదలు గ్రామాలు, రహదారులు, వంతెనలు, విద్యుత్ ప్రాజెక్టులను ధ్వంసం చేశాయి. వందలాది మంది ప్రాణాలు కోల్పోగా.. పెద్ద సంఖ్యలో ప్రజలు గల్లంతయ్యారు. గల్లంతైన వారిలో విదేశీయులు, పర్యాటకులు, యాత్రికులు కూడా ఉన్నారు. ఈ ఘటనకు భూకంపమే కారణమన్న తొలినాటి అనుమానాలను తర్వాతి పరిశీలనలు బలపరచలేదు. గ్లేషియర్ కూలిపోవడం, మంచు-రాళ్ల ప్రవాహం, నదిలో ఒక్కసారిగా భారీ నీటి ఉద్ధృతి కలిసి ఈ విపత్తుకు కారణమైందని నిపుణుల అంచనాలు సూచిస్తున్నాయి. దెబ్బతిన్న రోడ్లు, వంతెనలు, కమ్యూనికేషన్ వ్యవస్థలు సహాయక చర్యలకు కూడా పెద్ద అవరోధంగా మారాయి.

**ఇది కొత్త పరిణామం కాదు**

హిమాలయాల్లో ఇటువంటి విపత్తులు గతంలోనూ వచ్చాయి. 2021లో ఉత్తరాఖండ్‌లోని చమోలీ ప్రాంతంలో మంచు-రాళ్ల ప్రవాహం, వరదలతో 200 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. 2023లో సిక్కింలోని సౌత్ లోనాక్ సరస్సు ఉప్పొంగి గ్లేషియల్ లేక్ ఔట్‌బర్స్ట్ ఫ్లడ్---లో భారీ ప్రాణ, ఆస్తి నష్టం జరిగింది. 2024లో నేపాల్‌లో భారీ వర్షాలు, వరదలు, కొండచరియలతో వందల మంది మరణించారు. అదే ఏడాది నేపాల్‌లోని థామే ప్రాంతంలో గ్లేషియల్ లేక్ ఔట్‌బర్స్ట్ ఫ్లడ్ వచ్చి ఇళ్లు, హోటళ్లు, పాఠశాల, ఆరోగ్య కేంద్రం సహా అనేక నిర్మాణాలు ధ్వంసమయ్యాయి. 2025లోనూ నేపాల్-టిబెట్ సరిహద్దులో భారీ వరదలు ప్రాణ, ఆస్తి నష్టాన్ని కలిగించాయి. ఈ వరుస ఘటనలు ఒక విషయాన్ని చెబుతున్నాయి. హిమాలయాల్లో గ్లేషియర్లు, హిమ సరస్సుల పరిస్థితిని ముందుగానే గుర్తించి ప్రమాదాన్ని అంచనా వేయడం అత్యవసరం అని సూచిస్తున్నాయి.

**ముప్పు ఎందుకు పెరుగుతోంది ?**

ప్రధాన కారణాల్లో వాతావరణ మార్పు ఒకటి. ఉష్ణోగ్రతలు పెరగడంతో హిమాలయ గ్లేషియర్లు వేగంగా కరుగుతున్నాయి. గ్లేషియర్లు వెనక్కి తగ్గే కొద్దీ వాటి ముందు, పక్క ప్రాంతాల్లో నీటితో నిండిన కొత్త సరస్సులు ఏర్పడుతున్నాయి. ఈ సరస్సులను చాలాసార్లు మంచు, రాళ్లు, మట్టి వంటి సహజ పదార్థాల బలహీన అడ్డంకులు నిలిపి ఉంచుతాయి. ఆ అడ్డంకులు తెగిపోతే ఒక్కసారిగా భారీ నీటి ప్రవాహం దిగువ ప్రాంతాలకు దూసుకొస్తుంది. దీనినే గ్లేషియల్ లేక్ ఔట్‌బర్స్ట్ ఫ్లడ్.. అంటారు. హిమాలయ-కారకోరం ప్రాంతంలో గతంలోనే వందలాది +రూాఖీ ఘటనలు నమోదయ్యాయి. గ్లేషియర్ల వెనుకడుగు, హిమ సరస్సుల విస్తరణతో ప్రమాదం మరింత పెరుగుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. ప్రమాదకర హిమ సరస్సుల సమీపంలో, వాటి దిగువ నదీ లోయల్లో నివసించే లక్షలాది మంది ప్రజలు నేరుగా ముప్పును ఎదుర్కొనే పరిస్థితి ఉంది.

**హిమాలయాలు ఎంత ఎత్తులో ఉన్నాయి?**

హిమాలయాల ఎత్తు ప్రాంతాన్ని బట్టి భారీగా మారుతుంది. పర్వత పాద ప్రాంతాలు కొన్ని వందల




మీటర్ల ఎత్తులో ఉండగా.. ఎత్తైన హిమాలయ ప్రాంతాల్లో 5,000 నుంచి 6,000 మీటర్లకు పైగా ఎత్తులు సాధారణం. ఎవరెస్ట్ వంటి శిఖరాలు 8,000 మీటర్లకు పైగా ఎత్తులో ఉన్నాయి. ఉదాహరణకు సిక్కింలోని సౌత్ లోనాక్ గ్లేషియల్ లేక్ సుమారు 5,200 మీటర్ల ఎత్తులో ఉంది. 2023లో ఈ సరస్సు ఉప్పొంగడంతో వచ్చిన వరద తీస్తా నది వెంట సిక్కిం నుంచి పశ్చిమ బెంగాల్ మీదుగా దిగువ ప్రాంతాల వరకు ప్రభావం చూపింది. ఇక్కడే అసలు ప్రమాదం దాగి ఉంది. వరద పుట్టే ప్రదేశం వేల మీటర్ల ఎత్తులో ఉండొచ్చు.. కానీ నష్టం ఎక్కువగా జరిగేది దిగువ నదీ లోయల్లోనే.

**వరద వస్తే మొదట ప్రభావితమయ్యే ప్రాంతం ఏది?**

సాధారణంగా లేదా గ్లేషియర్ కూలిన ఘటనలో వరద ప్రభావం కిందికి వస్తుంది. గ్లేషియర్ / హిమ సరస్సు ? పర్వత లోయ ? ఉపనది ? ప్రధాన నది ? నదీ తీర గ్రామాలు ? దిగువ మైదాన ప్రాంతాలు ఇలా వరుస ఉంటోంది. అంటే మొదటి దెబ్బ గ్లేషియర్‌కు దిగువన ఉన్న ఇరుకైన పర్వత లోయలు, నదీ తీర గ్రామాలు, వంతెనలు, రహదారులు, జలవిద్యుత్ ప్రాజెక్టులకు తగులుతుంది. నీటితో పాటు మంచు, బండరాళ్లు, మట్టి, చెట్ల దుంగలు కూడా కొట్టుకొస్తే విధ్వంసం మరింత పెరుగుతుంది. నీటి ప్రవాహం నది వెంట దిగువకు వెళ్లేకొద్దీ ప్రభావిత ప్రాంతం విస్తరిస్తుంది. అందుకే పర్వతాల్లో ప్రారంభమైన విపత్తు కొన్ని గంటల్లోనే దిగువ ప్రాంతాలకు చేరే ప్రమాదం ఉంటుంది.

**భారత్‌లో ఏ రాష్ట్రాలకు ముప్పు?**

హిమాలయాల్లో వచ్చే వరదలకు భారతదేశంలో ప్రధానంగా సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, జమ్మూకశ్మీర్, లడఖ్ ప్రాంతాలు నేరుగా ప్రభావితమయ్యే అవకాశం ఉంది. అయితే వరద నీరు నదుల వెంట దిగువకు ప్రవహించడంతో పశ్చిమ బెంగాల్, అసోం వంటి మైదాన రాష్ట్రాలపైనా ప్రభావం పడొచ్చు.

టిబెట్‌లో పుట్టే అనేక నదులు భారత్‌లోకి ప్రవేశిస్తాయి. యార్లుంగ్ సాంగ్పో భారత్‌లోకి వచ్చిన తర్వాత సియాంగ్‌గా.. ఆపై అసోంలో బ్రహ్మపుత్రగా ప్రవహిస్తుంది. మరోవైపు తీస్తా వంటి నదులు సిక్కిం, పశ్చిమ బెంగాల్ ప్రాంతాలను ప్రభావితం చేస్తాయి. అందువల్ల హిమాలయాల్లో వరద అంటే పర్వత ప్రాంతానికే పరిమితమైన సమస్య కాదు.. నదీ ప్రవాహం ఎక్కడివరకు వెళ్తుందో అక్కడివరకు ముప్పు విస్తరించే అవకాశం ఉంటుంది.

**ఎంత మేరకు నష్టం?**

నష్టం ఎంత ఉంటుందనేది వరద పరిమాణం, నది వెడల్పు, లోయ ఆకారం, దిగువన ఉన్న జనాభా, వంతెనలు, డ్యామ్‌లు, జలవిద్యుత్ ప్రాజెక్టులు, రహదారులు వంటి అంశాలపై ఆధారపడి ఉంటుంది2023 సిక్కిం సౌత్ లోనాక్ సరస్సు ఉప్పొంగడంతో తీస్తా నదిలో నీటి మట్టం ఒక్కసారిగా భారీగా పెరిగింది. ఈ విపత్తులో ప్రాణ నష్టం సంభవించడంతో పాటు వంతెనలు, రహదారులు, భవనాలు, విద్యుత్ ప్రాజెక్టులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. 1,200 మెగావాట్ల తీస్తా జలవిద్యుత్ ప్రాజెక్టు కూడా తీవ్రంగా ప్రభావితమైంది. వేలాది మంది ప్రజలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రభావితమయ్యారు. 2021 చమోలీ, ఉత్తరాఖండ్ చమోలీలో సంభవించిన ఆకస్మిక వరదలో 200 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు లేదా గల్లంతయ్యారు. జలవిద్యుత్ ప్రాజెక్టులు, రహదారులు, వంతెనలు, నదీ లోయల్లోని మౌలిక సదుపాయాలు భారీగా దెబ్బతిన్నాయి. ఈ రెండు ఘటనలు చెబుతున్న సందేశం ఒక్కటే---ప్రాణ నష్టంతో పాటు విద్యుత్, రవాణా, వ్యవసాయం, పర్యాటకం, స్థానిక ఆర్థిక వ్యవస్థలపైనా భారీ ప్రభావం పడుతుంది.

**భారత్‌కు ఎందుకు ప్రత్యేక ముప్పు?**

భారత్‌లోని హిమాలయ రాష్ట్రాల్లో అనేక పట్టణాలు, గ్రామాలు, రహదారులు, జలవిద్యుత్ ప్రాజెక్టులు నదీ లోయలకు సమీపంలోనే ఉన్నాయి. పర్యాటకం పెరగడం, రహదారులు విస్తరించడం, కొండ ప్రాంతాల్లో నిర్మాణాలు పెరగడం వల్ల ప్రమాద సమయంలో ప్రభావితమయ్యే ఆస్తుల విలువ కూడా పెరుగుతోంది. ఒక గ్లేషియర్ లేదా హిమ సరస్సు నుంచి అకస్మాత్తుగా నీరు విడుదలైతే.. అది కేవలం నీరు కాదు. నీటితో పాటు రాళ్లు, మట్టి, మంచు, చెట్లు, నిర్మాణాల అవశేషాలు కూడా దిగువకు కొట్టుకొచ్చే అవకాశం ఉంది. దీంతో సాధారణ వరద కంటే మరింత విధ్వంసకరంగా మారుతుంది.ముందస్తు జాగ్రత్తలే రక్షణ ఇలాంటి విపత్తులను పూర్తిగా ఆపడం సాధ్యం కాకపోయినా.. నష్టాన్ని గణనీయంగా తగ్గించడం మాత్రం సాధ్యమే. ప్రమాదకర హిమ సరస్సులను ఉపగ్రహాలు, డ్రోన్లు, రిమోట్ సెన్సింగ్ ద్వారా నిరంతరం పర్యవేక్షించాలి. సరస్సుల్లో నీటి మట్టం, మంచు గోడల స్థిరత్వాన్ని కొలిచే సెన్సర్లను ఏర్పాటు చేయాలి. అత్యంత ప్రమాదకర సరస్సుల్లో అవసరమైన చోట నియంత్రితంగా నీటిని తగ్గించే చర్యలు చేపట్టాలి. అంతకంటే ముఖ్యంగా ఎర్లీ వార్నింగ్ సిస్టమ్‌లను బలోపేతం చేయాలి. ఎగువ ప్రాంతాల్లో ప్రమాద సంకేతాలు గుర్తించిన వెంటనే దిగువ గ్రామాలకు సైరన్లు, మొబైల్ అలర్టులు, రేడియో, ఇతర కమ్యూనికేషన్ మార్గాల ద్వారా సమాచారం చేరాలి. స్థానిక ప్రజలకు ముందుగానే శిక్షణ ఇవ్వాలి. ఎక్కడికి వెళ్లాలి.. ఏ మార్గంలో వెళ్లాలి.. ఏ ప్రాంతాలను తప్పించుకోవాలి అనే విషయాలపై స్పష్టమైన ఎమర్జెన్సీ ప్లాన్ ఉండాలి. రహదారులు, వంతెనలు, డ్యామ్‌లు, జలవిద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణంలో హిమ సరస్సులు, వరద మార్గాలు, కొండచరియల ప్రమాదాలను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలి.

**సరిహద్దులు దాటే విపత్తుకు.. సరిహద్దులు లేని పరిష్కారం**

హిమాలయాలు భారత్, నేపాల్, భూటాన్, చైనా వంటి అనేక దేశాలకు సాధారణ సహజ వ్యవస్థ. ఒక దేశంలో గ్లేషియర్ కదలిక లేదా హిమ సరస్సు ఉప్పొంగడం మరో దేశంలోని నదీ ప్రవాహాన్ని ప్రభావితం చేయవచ్చు. అందుకే ఉపగ్రహ డేటా, వాతావరణ సమాచారం, హిమ సరస్సుల పరిస్థితి, నదీ నీటి మట్టాలు, వరద హెచ్చరికలను దేశాల మధ్య వేగంగా పంచుకునే వ్యవస్థ అవసరం. అదే సమయంలో వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించేందుకు గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించడం, హిమాలయాల సున్నిత పర్యావరణ వ్యవస్థను కాపాడటం కూడా దీర్ఘకాలిక పరిష్కారంలో భాగం కావాలిచివరగా.. హిమాలయాల్లో మంచు కరుగుతోంది. కొండలు అస్థిరమవుతున్నాయి. హిమ సరస్సులు పెరుగుతున్నాయి. ఆకస్మిక వరదల ముప్పు విస్తరిస్తోంది. నేపాల్-టిబెట్ సరిహద్దులో తాజా విషాదం ఒక ప్రాంతానికి మాత్రమే సంబంధించిన ఘటన కాదు. హిమాలయాలు వేడెక్కితే.. ఆ ప్రభావం పర్వతాల నుంచి మైదానాల వరకు.. నదుల నుంచి కోట్లాది ప్రజల జీవనంపై పడే అవకాశం ఉంది. హిమాలయాల్లో వరద పుట్టేది ఎత్తైన పర్వత ప్రాంతాల్లో.. మొదటి దెబ్బ తగిలేది గ్లేషియర్ దిగువన ఉన్న నదీ లోయలకు.. ఆ తర్వాత నదీ తీర గ్రామాలు, రహదారులు, వంతెనలు, జలవిద్యుత్ ప్రాజెక్టులు ప్రభావితమవుతాయి.. చివరికి నది ప్రవాహం దిగువ మైదాన ప్రాంతాలకు చేరుతుంది. అందుకే వరద పుట్టేది పర్వతాలపై.. మొదటి దెబ్బ నదీ లోయలకు.. తర్వాత నదీ తీర గ్రామాలకు.. చివరికి దిగువ మైదాన ప్రాంతాలకు అనే ప్రమాద గొలుసును ముందుగానే అర్థం చేసుకోవాలి. విపత్తు వచ్చిన తర్వాత స్పందించడం కంటే.. ప్రమాదాన్ని ముందుగానే గుర్తించి, ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలి. ప్రమాద ప్రాంతాల్లో నిర్మాణాలను నియంత్రించి, దేశాల మధ్య సమాచారాన్ని పంచుకోవాలి. ఇవే హిమాలయ భవిష్యత్తును, అక్కడి ప్రజల ప్రాణాలను కాపాడే కీలక మార్గాలు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143